# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 12 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 254 / పేజీలు : 8 / వెల : రూ.5/-




చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌పై యాక్షన్ అనివార్యం: మంత్రి నారా లోకేశ్

## గత ప్రభుత్వం 5వేల పాఠశాలలు...

# మూసివేసింది

### తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం

- వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తాం
- ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.25 కోట్లతో 150 ఎకరాల్లో నిర్మిస్తున్నాం
- చదువుకున్న విద్యార్థుల కొలువుల గురించి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా?
- పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారు
- కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం..
- లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు
- కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు
- పేద విద్యార్థులు, చదువుకునే బదులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు
- భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు
- గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది..
- దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు..
- కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది
- ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించింది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**కొందుర్గ్:** తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత



..2వ పేజీలో

## రైతు బజార్లలో నాణ్యతలేని సరకులు

# విక్రయిస్తే చర్యలు

- రెండు రైతు బజార్లను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ
- వంటనూనెలు, ఉల్లి, టమాటా విక్రయాలపై వినియోగదారుల నుంచి తెలుసుకున్న సమాచారం
- పామాయిల్ లీటరు రూ.110కి, సన్ ఫ్లవర్ ఆయిల్ రూ.124కి విక్రయించేలా బోర్డులు ఏర్పాటు చేయాలి
- రైతు బజార్లలోని దుకాణాల వద్ద ధరలు సూచించే బోర్డులు అప్పటికప్పుడు వెంటనే ఏర్పాటు
- ప్రజలకు విక్రయించే ఉల్లి, టామాటా నాణ్యతనూ పరిశీలించారు..నాణ్యత లేని ఉత్పత్తులు
- విక్రయిస్తే ఉపేక్షించబోం : పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ:** ప్రజలకు విక్రయించే సరకుల నాణ్యత, ధరలపై విజయవాడలోని రెండు రైతు బజార్లను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురునానక్ కాలనీ, పంటకాలువ రోడ్డులో ఉన్న రైతు బజార్లను ఆయన పరిశీలించారు. వంటనూనెలు, ఉల్లి, టమాటా విక్రయాలపై వినియోగదారుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. పామాయిల్ లీటరు రూ.110కి, సన్ ఫ్లవర్ ఆయిల్ రూ.124కి విక్రయించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతు బజార్లలోని దుకాణాల వద్ద ధరలు సూచించే బోర్డులు అప్పటికప్పుడు వెంటనే ఏర్పాటు చేయించారు. ప్రజలకు విక్రయించే ఉల్లి, టామాటా నాణ్యతనూ పరిశీలించారు. నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోమని మంత్రి హెచ్చరించారు.



## తెలంగాణకు

# వర్ష సూచన..

### రానున్న మూడు రోజులు భారీ వర్షాలు

**ఇదిలా ఉంటే తెలంగాణలో వ్యాప్తంగా రానున్న మూడురోజులు సైతం వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని.. జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇక శనివారం రోజుల పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం..**

తెలంగాణలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న మూడు రోజుల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు పేర్కొన్నారు. కాగా గురువారం తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల మోస్తరు వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలతో పాటు నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్ తదితర జిల్లాల్లో వర్షాలు కురిశాయి. ఇదిలా ఉంటే తెలంగాణలో వ్యాప్తంగా రానున్న మూడురోజులు సైతం వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని.. జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇక శనివారం రోజుల పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన

..2వ పేజీలో

## ముగియనున్న మద్యం షాపుల

# దరఖాస్తు గడువు..

### క్యూలైన్‌లో ఉన్న వారికే అవకాశం

- రాష్ట్రంలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం భారీగా దరఖాస్తులు
- దరఖాస్తుల గడువు ఇవాళ్టితో ముగియనుంది
- శుక్రవారం రాత్రి 7గంటల వరకు ఆన్‌లైన్‌లో నూతన రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉంటుంది
- రిజిస్ట్రేషన్ తదుపరి రాత్రి 12 గంటల్లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు రుసుము చెల్లించాలి
- దరఖాస్తుదారులు నిబంధనలు పాటించి కార్యక్రమం సజావుగా ముగిసేలా సహకరించాలి
- 3,396 మద్యం దుకాణాలకు ఇప్పటివరకూ 65,424 దరఖాస్తులు వచ్చాయి
- దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.1,308 కోట్ల ఆదాయం సమకూరింది
- ఎక్సైజ్‌శాఖ కమిషనర్ నిషాంత్ కుమార్

**అమరావతి:** రాష్ట్రంలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. దరఖాస్తుల గడువు ఇవాళ్టితో ముగియనుందని ఎక్సైజ్‌శాఖ కమిషనర్ నిషాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి 7గంటల వరకు ఆన్‌లైన్‌లో నూతన రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ తదుపరి రాత్రి 12 గంటల్లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు రుసుము చెల్లించాలన్నారు. బ్యాంకు డీడీలతో నేరుగా ఎక్సైజ్ స్టేషన్లలో దరఖాస్తులు సమర్పించేవారు రాత్రి 7గంటల్లోపు క్యూలైన్‌లో ఉంటేనే అవకాశం ఉంటుందన్నారు. ఎక్సైజ్ స్టేషన్ల వద్ద క్యూలైన్‌లో ఉన్నవారికి టోకెన్లు అందించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తుదారులు నిబంధనలు పాటించి కార్యక్రమం సజావుగా ముగిసేలా సహకరించాలని కోరారు. 3,396 మద్యం దుకాణాలకు ఇప్పటివరకూ 65,424 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.1,308 కోట్ల ఆదాయం సమకూరిందని నిషాంత్‌కుమార్ తెలిపారు






సూర్య

శనివారం 12 అక్టోబర్, 2024

# గత ప్రభుత్వం 5వేల పాఠశాలలు మూసివేసింది

**(మొదటిపేజీ తరువాయి)** గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.25 కోట్లతో 150 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురించి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్



భావించారని విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించింది" అని సీఎం వివరించారు.

## తెలంగాణకు వర్ష సూచన..

**(మొదటిపేజీ తరువాయి)** ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కొనసాగుతాయని.. ఈ నెలలో అరేబియా సముద్రంలో ఒకటి, బంగాళాఖాతంలో రెండు తుఫాన్లు ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## టీడీపీ బాటలో బీఆర్ఎస్..

**తెలుగుదేశం విధానాన్ని పార్టీ ఆఫీసులో అమలు చేస్తున్న కేసీఆర్**

తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న పార్టీకి పెద్దగా ప్రియారిటి ఇవ్వని బీఆర్ఎస్ ఇప్పుడు పార్టీలో సమూల మార్పుల దిశగా అడుగులేస్తుంది. అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వమే



పార్టీని ప్రభుత్వం అంటూ.. అడపాదడపా మినహా పెద్దగా తెలంగాణ భవన్‌లో హడావుడి ఉండేది కాదు. ఇప్పుడు ఒక పూర్తి ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని కేసీఆర్ నిర్ణయించారు. పార్టీ నిర్మాణం, కార్యాలయ కార్యకలాపాల విషయంలో తెలుగుదేశం పార్టీ ఇప్పటికీ చాలా సిస్టమేటిక్ గా ఉంటుంది. అధికారంలో ఉన్న లేకపోయినా తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ విధానం గురించి అన్ని పార్టీల నేతలు మాట్లాడుకుంటారు. ఇప్పుడు కేసీఆర్ కూడా గతంలో రెండు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా, ఎన్టీఆర్ ట్రస్ట్ మెంబర్‌గా, తెలుగుదేశం పార్టీ కార్యాలయ బాధ్యులుగా పని చేసిన రావుల చంద్రశేఖర్‌ని ప్రస్తుతం తెలంగాణ భవన్ ఇన్చార్జిగా నియమించారు. తెలుగుదేశం పార్టీలో నేతల ప్రెస్ మీట్లకు ముందు ఎలాగైతే పార్టీ నుంచి కొంత సమాచారం అందిస్తారు. ఇప్పుడు అలాంటి ప్రాక్టీస్ మొదలుపెట్టారు. నిత్యం ఎవరో ఒక నేత తెలంగాణ భవన్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ప్రజలకు సంబంధించిన అంశాలపై రోజు కనీసం రెండు మూడు ప్రెస్ మీట్ అయినా ఉంటున్నాయి. వచ్చిపోయే కార్యకర్తలకు, మీడియా సిబ్బందికి ప్రత్యేకంగా భోజనాలు కూడా ఏర్పాటు చేయించారు. పార్టీ కార్యకర్తల మెంబర్‌షిప్‌తో పాటు వచ్చే ఇన్సూరెన్స్ కోసం ప్రత్యేక విభాగం, పబ్లిక్ రిలేషన్స్- సోషల్ మీడియా కోసం మరొక వింగ్, రోజువారి కార్యకలాపాల కోసం మరికొంతమందిని ప్రత్యేకంగా నియమించారు. వీటితోపాటు త్వరలోనే కార్యకర్తలకు శిక్షణ తరగతులు కూడా ప్రారంభిస్తున్నట్లుగా సమాచారం. వీలైనన్ని సార్లు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ తెలంగాణ భవన్‌లోనే అందుబాటులో ఉంటున్నారు. మాజీ మంత్రులు కూడా తమ జిల్లాలకు నియోజకవర్గాలకు సంబంధించిన కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక వీటితోపాటు రుణమాఫీ అందని రైతుల వివరాలు సేకరించడానికి మరో స్పెషల్ సెల్, హైడ్రా బాధితుల కోసం ప్రత్యేక లీగల్‌సేల్, సోషల్ మీడియా ప్రతినిధులను అరెస్టు చేస్తే వారికి వెంటనే న్యాయ సాయం అందించడానికి మరి కొంతమంది ఇలా తెలంగాణ భవన్ ను ఫుల్ బిజీ చేశారు కేసీఆర్.

## శ్రీవారి చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తి: తితిదే ఈవో

**తిరుమల:** శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా స్వామివారికి శనివారం ఉదయం చక్రస్నానం నిర్వహించనున్నట్లు తితిదే ఈవో శ్యామలరావు తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. చక్రస్నానానికి సూక్ష్మస్థాయి ప్రణాళికతో ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 40 వేల మంది సిబ్బందితో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారని వివరించారు. రెండు పడవల్లో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ఉంటారని శ్యామలరావు తెలిపారు.

## తండ్రిని పట్టించుకోని కొడుకులకు జలక్..

**దిమ్మతిరిగే షాకిచ్చిన అధికారులు..!**

**రాజన్న సిరిసిల్ల జిల్లాలో కన్నతండ్రి పట్ల కొడుకులు కఠినంగా ప్రవర్తించారు. దీంతో వారికి దిమ్మతిరిగేలా షాకిచ్చారు అధికారులు. వృద్ధాప్యంలో ఉన్న తండ్రిని పట్టించుకోవట్లేదంటూ కొడుకుకు మంజూరు చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇంటిని సిరిసిల్ల ఆర్డీవో రద్దు చేశారు.**



"అడ్డాల నాడు బిడ్డలు కాని, గడ్డాల నాడు కారు" అన్న సామెతను కొందరు ప్రబుద్ధులు నిజం చేస్తున్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పట్టించుకోని ఘటనలను ఎన్నో చూశాం.. ఈక్రమంలోనే రాజన్న సిరిసిల్ల జిల్లాలో కన్నతండ్రి పట్ల కొడుకులు కఠినంగా ప్రవర్తించారు. దీంతో వారికి దిమ్మతిరిగేలా షాకిచ్చారు అధికారులు. వృద్ధాప్యంలో ఉన్న తండ్రిని పట్టించుకోవట్లేదంటూ కొడుకుకు మంజూరు చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇంటిని సిరిసిల్ల ఆర్డీవో రద్దు చేశారు. తంగళ్లపల్లి మండలం కేసీఆర్‌నగర్‌లో తండ్రిని పోషించకుండా, ఇంట్లో ఉండడానికి చోటు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న ఇద్దరు కొడుకులకు సిరిసిల్ల ఆర్డీవో లోలావర్ రమేశ్ షాకిచ్చారు.గత ప్రభుత్వంలో కేటాయించిన డబుల్ బెడ్రూమ్ ఇంటిని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాదు ఆ ఇంటిని తండ్రికి ఇవ్వాలని కొడుకులకు గురువారం నోటీసులు జారీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి తహసీల్దార్ జయంత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్లకు చెందిన అదువాల రాజమల్లుకు అనిల్ కుమార్, సురేశ్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరికి రెండేళ్ల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం తంగళ్లపల్లి మండలంలోని కేసీఆర్‌నగర్‌లో డబుల్ బెడ్రూం ఇంటిని కేటాయించింది. ఇల్లు రాజమల్లు పేరున ఇవ్వాల్సి ఉండగా పెద్దకొడుకు అనిల్ కుమార్ తన భార్య పేరిట రాయించుకున్నాడు. గత ఆరు నెలల నుంచి రాజమల్లును కొడుకులు పట్టించుకోకపోవడంతో దీంతో ఆయన రోడ్లపైనే ఉంటూ భిక్షాటన చేసి కడుపునింపుకుంటున్నాడు. ఈ క్రమంలో తనను కొడుకులు పట్టించుకోవడం లేదని ఆయన ఆర్డీవోకు మొరపెట్టుకున్నాడు. దీంతో తంగళ్లపల్లి ఎమ్మార్వోకు పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆర్డీవో రమేశ్ ఆదేశించారు. తంగళ్లపల్లి తహసీల్దార్ దీనిపై విచారించి కొడుకులు వృద్ధుడైన రాజమల్లును పట్టించుకోవడం లేదని నివేదించారు. దీంతో డబుల్ బెడ్రూమ్ ఇంట్లో ఉంటున్న పెద్ద కొడుకును వారం రోజుల్లో ఖాళీ చేసి, తండ్రికి అప్పగించాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. అంతేకాదు కొడుకులు ఇద్దరూ ప్రతినెల తండ్రికి రూ.2 వేల చొప్పున చెల్లించాలని ఆర్డీవో ఆదేశించారు. డబుల్ బెడ్రూమ్ ఇంటిని రాజమల్లు పేరున మార్చాలని తహసీల్దారుకు సూచించారు. దీంతో రాజమల్లు పెద్దకొడుకు అనిల్ కుమార్‌కు రెవిన్యూ అధికారులు నోటీసులు అందజేశారు. తనకు పూర్తి స్థాయిలో న్యాయం చేసిన అధికారులకు రాజమల్లు కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో లోలావర్ రమేష్ అన్నారు.

### పంట పండని ప్రాంతంలోనూ కార్లు పరిగెత్తించిన ఘనత సీఎం చంద్రబాబుది: లోకేశ్




**మంగళగిరి:** పంట పండని ప్రాంతంలోనూ కార్లు పరిగెత్తించిన ఘనత సీఎం చంద్రబాబుదని మంత్రి లోకేశ్ తెలిపారు. మంగళగిరి పరిధిలోని కియా కార్ల షోరూమ్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇది ప్రారంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు వస్తాయన్నారు. కరవు ప్రాంతం అనంత గడ్డ పైకి కియా రావడానికి చంద్రబాబు కారణమని చెప్పారు. "టీసీఎస్‌ను ఒప్పించి పెట్టుబడులు తేవడంతోనే సంతృప్తి చెందలేదు. ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం. దేశంలో ఎక్కడ కియా కారు కనిపించినా మేడిన్ ఆంధ్రా అంటున్నారు. కియా వల్ల అనంతపురం జిల్లాలో తలసరి ఆదాయం గణనీయంగా పెరిగింది. విజన్ ఉన్న నాయకుడికి.. విజన్ లేని నాయకుడికి మధ్య తేడా గుర్తించాలి. పెద్ద పరిశ్రమలను ఒప్పించి రాష్ట్రానికి తెస్తున్నాం. చిన్న పరిశ్రమలనూ ప్రోత్సహిస్తూ ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నాం" అని లోకేశ్ తెలిపారు. రోజుకు 70 కార్ల సర్వీస్ చేసేలా ఆధునిక వసతులతో ఇక్కడ కియా షోరూమ్ ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవంలో మంత్రులు మండిపల్లి రామ్‌ప్రసాద్, పార్థసారథి, ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 వేలు ఆశచూపి, రూ. 2 కోట్లు కొట్టేశారు..

## నిండా మునిగిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

**తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సైబర్ మోసం బారిన పడి ఏకంగా రూ. 2.29 కోట్లను కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే.. బాచుపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి(51)కి ఫోన్ నంబరును గుర్తుతెలియని వ్యక్తులు జులై 10న 'కేఎస్ఎల్ అఫీషియల్ స్టాక్' పేరుతో ఉన్న వాట్సప్ గ్రూపులో యాడ్ చేశారు...**

మన అత్యాశను ఆసరాగా చేసుకొని రెచ్చిపోతున్నారు సైబర్ నేరస్థులు. మారిన టెక్నాలజీతోపాటు నేరాల శైలి కూడా మారుతోంది. ప్రజలను నమ్మించి నట్టేట ముంచేస్తున్నారు కేటుగాళ్లు. అయితే ఈ సైబర్ నేరాల బారిన ఏదో చదువుకోని వారు, టెక్నాలజీపై అవగాహనలేని వారు మాత్రమే పడుతున్నారనకుంటే పొరబడినట్లే టెక్నాలజీపై ఎంతో పట్టు ఉన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా ఈ మోసాల బారిన పడుతుండడం గమనార్హం. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సైబర్ మోసం బారిన పడి ఏకంగా రూ. 2.29 కోట్లను కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే.. బాచుపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి(51)కి ఫోన్ నంబరును గుర్తుతెలియని వ్యక్తులు జులై 10న 'కేఎస్ఎల్ అఫీషియల్ స్టాక్' పేరుతో ఉన్న వాట్సప్ గ్రూపులో యాడ్ చేశారు. ఈ క్రమంలోనే నారాయణ జిందాల్ అనే వ్యక్తి కోటక్ సెక్యూరిటీస్‌లో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారని, షేర్ల క్రయవిక్రయాలపై మెలకువలు నేర్పిస్తుంటారని.. గ్రూపులోని



సభ్యులు తరచూ చాటింగ్ చేసేవారు. అక్టోబరు 2 నుంచి కోటక్ సెక్యూరిటీస్ లిమిటెడ్ స్ట్రాటజీ ప్లాన్ ప్రారంభిస్తున్నానంటూ నారాయణ జిందాల్ పేరుతో ఒక వ్యక్తి పోస్టు చేశారు. ఇందులో చేరాలంటే కోటక్ ప్రో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, వీఐపీ ట్రేడింగ్ ప్లాన్‌లో చేరితే లాభాలు వస్తాయని చెప్పి నమ్మించారు. ఇక ఇందులో చేరినందుకు తాము భారీగా లాభాలు పొందినట్లు గ్రూపు సభ్యుల పేరుతో మెసేజ్‌లు చేస్తూ వచ్చారు. దీంతో ఇదంతా నిజమేనని నమ్మిన సదరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులోని కస్టమర్ కేర్ ప్రతినిధి సూచనల ప్రకారం డబ్బులు పంపడం ప్రారంభించాడు. మొదటిసారి రూ. 5 లక్షలు పెట్టుబడి పెట్టినందుకు 10 శాతం లాభం వచ్చినట్లు యాప్‌లో చూపించారు. దీంతో లాభాలు వస్తున్నాయి కదా అంటూ.. డబ్బులు పెడుతూ వెళ్లాడు. ఇలా పలు దఫాల్లో ఏకంగా పలు షేర్లు కేటాయిస్తున్నామని రూ. 2.29 కోట్లు బదిలీ చేయించుకున్నారు. అయితే ఈ మొత్తంలో కేవలం రూ. 10వేలు మాత్రమే విత్‌డ్రా చేసుకునే అవకాశం ఇచ్చారు. రూ. 2.29 కోట్ల పెట్టుబడికి రూ. 1.10 కోట్ల లభం వచ్చిందంటూ చూపించారు. మొత్తం రూ. 3.29 కోట్లు విత్‌డ్రా చేయాలంటే మరో రూ.40 లక్షలు కట్టాలని చెప్పారు. డబ్బు మొత్తం విత్‌డ్రా చేసుకోవాలంటే రకరకాల నిబంధనలు చెప్పడంతో అనుమానం వచ్చింది. దీంతో మోసపోయానన్న విషయం అర్థమై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.

# చిట్వేల్‌లో చిరుత కలకలం..

**మేకల మందపై దాడి.. భయం గుప్పిట్లో గ్రామస్తులు..**

**అటవీ ప్రాంతానికి పక్కనే ఉన్న గ్రామంలోకి ఒక్కసారిగా పులిరావడం అది మేకను చంపడంతో గ్రామస్తులు భయం భయంగా గడుపుతున్నారు ... మళ్లీ ఎక్కడ గ్రామంలోకి ఎప్పుడు వస్తుందో, ఎవరిని ఏం చేస్తుందోనని భయంతో గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. నల్లమల ఫారెస్ట్ కు పరివాహక ప్రాంతంలో తరచూ వస్తున్న చిరుతలు ఇప్పుడు ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.**



అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలంలోని చెర్లోపల్లిలో చిరుత కలకలం ఇప్పుడు అందర్నీ అక్కడ భయభ్రాంతులకు గురిచేస్తుంది. చెర్లోపల్లి గ్రామంలోని గొర్ల సుబ్బరాయుడు అనే వ్యక్తికి చెందిన మేకల దొడ్డిలోకి దూరి అందులో ఉన్న మేకను మెడ వద్ద మరియు పొట్ట వాదన పులి గాయపరిచిందని దాంతో మేక అక్కడికక్కడే చనిపోయిందని గ్రామస్తులు చెబుతున్నారు అటవీ పరివాహక ప్రాంతానికి పక్కనే ఉన్నప్పటికీ మా గ్రామంలో ఎప్పుడు ఇలా జరగలేదని చిరుతలు సంచరిస్తున్నాయని దశాబ్దాలుగా చెబుతున్నారే తప్ప ఏనాడు మా గ్రామంలోకి చిరుత వచ్చిందే లేదని కానీ ఇప్పుడు చిరుత వచ్చి ఇలా మేకను చంపింది అంటే ఇక మా పరిస్థితి ఏంటి అంటూ గ్రామస్తులు వాపోతున్నారు మేకను కాబట్టి సరిపోయిందని అదే ఏ మనిషి మీద పడి గాయపరిస్తే పరిస్థితి ఏమిటని గ్రామస్తులు అంటున్నారు అయితే ఈ విషయాన్ని గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు తెలపడంతో వారు వచ్చి అసలు అది చిరుతపులేనా లేక మరేదైనా జంతువు అనేదానిపై ఆరా తీసి పాద ముద్రలను గుర్తించారు వారు కూడా ఇవి చిరుత పులికి సంబంధించిన ముద్రలే అని నిర్ధారణకు వచ్చిన తర్వాత గ్రామస్తులకు వారు తగు సూచనలను తెలిపారు ఇవి చిరుత పులి అడుగులేనని గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అంటూ అటవీశాఖ అధికారులు తెలపడంతో గ్రామస్తులు మరింత భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామం చుట్టుపక్కల అంతా ప్రజలు ఏ సమయంలో పడితే ఆ సమయంలో తిరగవద్దని ఒంటరిగా కూడా ఎవరు గ్రామంలో సంచరించవద్దని అటవీ శాఖ అధికారులు తెలిపారు త్వరితగతిన చర్యలు చేపట్టి ఆ చిరుత భార్య నుంచి కాపాడుతామని అటవీశాఖ అధికారులు గ్రామస్తులకు ధైర్యం చెప్పారు అయితే గ్రామస్తులు మాట్లాడుతూ అటవీశాఖ అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆ చిరుత భారం నుంచి మమ్ములను అలాగే నోరులేని జీవాలను కాపాడాలంటూ అటవీ శాఖ అధికారుల ముందు తమ గోడు చెప్పుకున్నారు ఏది ఏమైనా అవి చిరుత పాదముద్రలు అని నిర్ధారణ అవటంతో గ్రామస్తులు అందరూ కూడా తగు చర్యలు తీసుకుంటూ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

## ఇప్పుడు రతన్ టాటా బాధ్యతలు చేపట్టే నోయెల్ టాటా ఎవరో తెలుసా?



రతన్ టాటా సవతి తల్లి సోదరుడు నోయెల్ టాటా టాటా ట్రస్ట్ కొత్త ఛైర్మన్‌గా నియమితులయ్యారు. రతన్ టాటా సవతి సోదరుడు నోయెల్ టాటా తన కుటుంబ సంబంధాలు, అనేక గ్రూప్ కంపెనీలలో ప్రమేయం కారణంగా టాటా వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేంత బలంగా ఉన్నాడు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న టాటా గ్రూప్‌కి చెందిన బిలియన్ల విలువైన వ్యాపారాన్ని ఆయన ఇప్పుడు నిర్వహిస్తారు. అటువంటి పరిస్థితిలో అతను ఎవరు? అతను ఏ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడో తెలుసుకుందాం.

**రతన్ టాటా బాధ్యత:** నోయెల్ టాటా ఇప్పటికే సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్‌లకు ట్రస్టీగా ఉన్నారు. ఇది విభిన్నమైన టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో 66% గణనీయమైన వాటాను కలిగి ఉంది. ఇప్పుడు టాటా గ్రూప్ బాధ్యత కూడా నోయల్ భుజస్కంధాలపై పడింది. 100 దేశాల్లో విస్తరించి ఉన్న రూ.39 లక్షల కోట్ల టాటా గ్రూప్ వ్యాపార బాధ్యతలను ఆయన చేపట్టనున్నారు.

**రతన్ టాటాతో సంబంధం:** నోయల్ టాటా రతన్ టాటాకు సవతి సోదరుడు. నోయెల్ టాటా రతన్ తండ్రి నావల్ టాటా, సైమన్ టాటాల కుమారుడు. రతన్ టాటా మరణానంతరం ట్రస్టును నడిపే కీలక వ్యక్తులలో ఒకరిగా పరిగణిస్తారు. రతన్ టాటా తర్వాత నోయెల్ టాటా ఇప్పుడు ట్రస్ట్ హోల్డింగ్ కంపెనీలను నిర్వహిస్తారు.

**వివిధ పదవులు :** నోయెల్ టాటా, టాటా ట్రస్ట్ ఛైర్మన్ కాకముందు, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఛైర్మన్, నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. నాలుగు దశాబ్దాలుగా టాటా గ్రూప్‌లో భాగంగా కూడా ఉన్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, టాటా స్టీల్ అండ్ టైటాన్ కంపెనీ లిమిటెడ్ వైస్ ఛైర్మన్‌తో సహా టాటా గ్రూప్‌లోని అనేక హోల్డింగ్ కంపెనీలలో నోయెల్ బోర్డు పదవులను కలిగి ఉన్నారు.

**కంపెనీని కొత్త శిఖరాలకు..** టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, నోయెల్ టాటా 2010, 2021 మధ్య కంపెనీ ఆదాయాన్ని రూ.4 వేల కోట్ల నుండి రూ.25 వేల కోట్లకు పెంచడానికి కృషి చేశారు. ఇది మాత్రమే కాదు, అతను తన నాయకత్వంలో ట్రెంట్ లిమిటెడ్ కంపెనీ సింగిల్ రిటైల్‌ను 700 కంటే ఎక్కువ స్టోర్‌లుగా మార్చాడు.

**సైరస్ మిస్త్రీ స్థానంలో ఛైర్మన్‌ను నియమించారు :** సైరస్ మిస్త్రీ స్థానంలో టాటా సన్స్ ఛైర్మన్ పదవికి నోయెల్ ఎంపికయ్యారు. కానీ తరువాత సైరస్ మిస్త్రీని టాటా సన్స్ ఛైర్మన్‌గా చేశారు. సైరస్ మిస్త్రీ రాజీనామా తర్వాత, ఎన్ చంద్రశేఖరన్ టాటా సన్స్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

### చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌పై యాక్షన్ అనివార్యం: మంత్రి నారా లోకేశ్

**గతంలో వరదలొస్తే జగన్ తాడేపల్లి ప్యాలెస్ నుంచి అడుగు కూడా బయటపెట్టలేదని.. కానీ ఇప్పుడు వరదసాయంపై వైకాపా దుష్ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు.**

**మంగళగిరి:** గతంలో వరదలొస్తే జగన్ తాడేపల్లి ప్యాలెస్ నుంచి అడుగు కూడా బయటపెట్టలేదని.. కానీ ఇప్పుడు వరద సాయంపై వైకాపా దుష్ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ప్రభుత్వంపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళగిరి పరిధిలోని కొలనుకొండలో కియా షోరూమ్ ప్రారంభించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "పరదాలు కట్టుకునే అలవాటు మాకు లేదు. ప్రభుత్వంపై ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. తప్పుడు ప్రచారం చేసేవాళ్లపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. దీనిలో ఎలాంటి సందేహం అవసరం లేదు. రెడ్‌బుక్‌లో పేరుందని వైకాపా నేతలు భయపడుతున్నారు. భూకబ్జాలు చేసిన వారు, చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌పై యాక్షన్ అనివార్యం. చర్యలు తీసుకుంటామని పాదయాత్ర సమయంలో ఊరూరా చెప్పాను.. వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. రాయలసీమలో తయారీ రంగ పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో సేవల రంగానికి చెందిన సంస్థలు తీసుకొస్తాం. గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్ ఏర్పాటు చేస్తాం. రాజధాని ప్రాంతం ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు అనేక పెట్టుబడులు వస్తాయి. పాలన ఒకే చోట ఉండాలి.. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నది మా ప్రభుత్వ సిద్ధాంతం. జగన్ జిల్లాల పర్యటనకు వెళ్తే చట్ట ప్రకారం అనుమతులు ఇస్తాం.. శాంతిభద్రతలు ఉల్లంఘిస్తే మాత్రం కఠిన చర్యలుంటాయి. తెదేపా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం. మరో జాబితా విడుదల చేయాల్సి ఉంది. పార్టీకి సేవ చేసిన నేతల పనితీరుపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటాం" అని లోకేశ్ అన్నారు.

## విద్యుత్ కార్యాలయంలో ఆయుధ పూజ

**మహానంది అక్టోబర్ 11సూర్య న్యూస్:** మండల కేంద్రం తిమ్మాపురం లోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో శుక్రవారందసరా సందర్భంగా ఏఈ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ నవరాత్రి ఉత్స వాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవా లన్నారు. ఆయుధ పూజ కార్యక్ర మంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దుర్గామాత ఆశీస్సులతో అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా విధులు నిర్వహించాలని సిబ్బందిని, అధికారులను కోరుతూ విద్యుత్ సిబ్బందికి,ప్రజలకు దసరా శుభకాంక్షలు తెలిపారు. అనంతరం బుక్కాపురం మహానంది సబ్ స్టేషన్లో ఆయుధ పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ మధుసూదన్ యాదవ్, లైన్ ఇన్స్పెక్టర్ శంకర్, నారాయణరెడ్డి, లైన్మెన్ లు రాంపుల్లయ్య,విజయ్, రమణ, గురప్పు,సచివాలయం ఎనర్జీ సెక్రటరీలు చంద్ర, రాజశేఖర్, పవన్, కిరణ్, సాయి, బాషా, దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించిన
## యువ నాయకుడు ఈశ్వర్

**పామిడి అక్టోబర్ 11 సూర్య న్యూస్** పామిడి తెలుగుదేశం పార్టీ కార్యకర్త గత కొద్ది రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంగతి అందరికీ తెలిసినా దే మెరుగైన వైద్య చికిత్స కోసం బెంగళూరు హాస్పిటల్ నందు హాస్పటల్ మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్లో చేరగా అక్కడ వైద్యులు దాదాపు లక్షల్లో ఖర్చు అవుతుందని తెలుపగా ఎమ్మెల్యే గుమ్మనూరు జై రామ్ కుమారుడు పామిడి మండల ఇంచార్జ్ మానవత్వం ఆలోచన చేసి 25 వేల రూపాయలు తన వంతు సహాయం అందించారు వీరితోపాటు గుమ్మనూ రు కుటుంబం కోసం ఎల్లప్పుడూ వారి అడుగుజాడల్లో నడుచుకుంటున్నటువంటి పామిడి పట్టణానికి చెందిన ప్రజా బంధువు ఆర్ ఆర్ రమేష్ కూడా 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం పామిడి మండలం ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మా కుటుంబం పై పామిడి పట్టణానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని ఆరోపణలు చేసినా ఆరోపణలు ఏమి పట్టించుకోకుండా గుమ్మనూరు జై రామ్ గెలుపు దేంగా పనిచేసి అతి తక్కువ సమయంలో గుంతకల్ తో పాటు పామిడి ప్రజలు కూడా విశ్వాసంతో పని చేశారు కనుక మాపై నమ్మకంతో ఓటు వేసినందుకు వారు నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్క కార్యకర్తకు అందరికీ నిలబడి న్యాయం చేస్తామని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిసు సమ్మర్దిని అవతారం

**దేవరపల్లి అక్టోబర్11 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో చెరువు దగ్గర కొలువై ఉన్న విజయ్ కనకదుర్గ అమ్మవారి ఆలయంలోమహిశు సమ్మర్దిని అలంకరణ జరిగినది భక్తులు అమ్మవారి దర్శనాన్ని భారీగా దర్శించుకున్నారు. ప్రసాదాన్ని సమర్పించిన దాతలు నలమాటి నరేష్ కోటీశ్వరి దంపతులు లని గురు భవాని బొల్లం వెంకటేశ్వర తెలిపారు.



## సౌదీలో గాయపడిన నా భర్తను బతికించండి

### తలపై ఇటుక పడడంతో బలంగా గాయపడిసౌదీలో
### చావు బతుకుల మధ్య పోరాడుతున్న సాయిబాబా
### ఇండియాకు రప్పించి వైద్యం చేయించాలని వేడుకుంటున్న భార్య తేజశ్రీ





**ఆత్రేయపురం అక్టోబర్11 సూర్య న్యూస్:** బతుకుదెరువు కోసం కుటుంబ సభ్యులను వదిలేసి సౌదీ వెళ్ళిన ఓ వ్యక్తి చావు బతుకుల మధ్య పోరాడుతున్నాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం గ్రామానికి చెందిన సానబోయిన సాయిబాబా (27) రెండు సంవత్సరాల క్రితం సౌదీ వెళ్ళాడు. అక్కడ హెల్పర్ పనికి కుదిరాడు. ఇటీవల దురదృష్టవశాత్తు తలపై బలమైన ఇటుక పడడంతో గాయాల పాలయ్యాడు. దీంతో మెదడులోని నరాలు దెబ్బతినడంతో డాక్టర్లు రెండు ఆపరేషన్లు చేయాలని సూచించారు. అందుకు 15 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. తన భర్తను బతికించుకునేందుకు ఆపరేషన్ల కోసం 15 లక్షల రూపాయలు ఖర్చు చేసే స్తోమత తనకు లేదని సాయిబాబా భార్య తేజశ్రీ కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. తమకు యశ్విత అనే 4 సంవత్సరాల పాప కూడా ఉందని కుటుంబానికి పెద్ద దిక్కు అయిన తన భర్తను బతికించాలని వేడుకుంటోంది. అలాగే తన భర్తను సౌదీ నుంచి ఇండియాకి రప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతోంది. ఇందుకోసం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు కృషి చేయాలని వేడుకుంటోంది.

## వైసీపీ రాష్ట్రకార్యదర్శిగా ఇంటూరి చిన్నా

**జగ్గయ్యపేట అక్టోబర్11 సూర్యన్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) ను నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు మంజూరు అయ్యాయి. పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ఎన్టీఆర్ జిల్లా నుంచి ఇంటూరి రాజగోపాల్ (చిన్నా)ను రాష్ట్రకార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులను వెలువరించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఇంటూరి చిన్నా మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించినందుకు పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానని జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ పార్టీ ఉన్నతికి కృషి చేస్తానని తెలిపారు.



### నేడు దేవరగట్టు శ్రీ మాల సహిత మల్లేశ్వర స్వామి...
# విజయదశమి,బన్నీ,మాంగల్య ధారణ, కళ్యాణోత్సవం

### నేటి అర్ధరాత్రి నాడు బన్నీ జైత్రయాత్ర

### బన్నీ జైత్రయాత్ర కోసం అటు అధికారులు ఇటు ఆలయ నిర్వాహకులు సిద్ధం చేసిన ఏర్పాట్లు

**హొళగుంద అక్టోబర్ 11సూర్య న్యూస్:** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దసరా బన్నీ ఉత్సవాల నేపథ్యంలో కర్నూలు జిల్లా హొలగుంద మండలం దేవరగట్టు గ్రామంలో వెలసిన







శ్రీ మాల సహిత మల్లేశ్వర స్వామి దసరా బన్నీ ఉత్సవాలు నేడు అనగా శనివారం వేద పండితులు నిర్ధారించిన సమయానికి జరుపుతున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ నెల 7వ తేదీ ఆశ్వయుజ శుద్ధ పంచమి రోజు గణపతి పూజ, స్వాముల వారికి కంకణ ధారణము నిశ్చితార్ధము ధ్వజారోహణము,12వ తేదీన విజయ దశమి బన్నీ మాంగల్య ధారణ కళ్యాణోత్సవము జైత్రయాత్ర, ముళ్ళబండ నుండి పాదాల కట్ట రక్ష పడ మీదుగా షమీ వృక్షముకు చేరుట, షమీ పూజ, 13వ తేదీన దైవవాణి కార్ణికము, 14వ తేదీన ఉదయం శ్రీ స్వామివారికి పంచామృతాభిషేకము రుద్రాభిషేకము బండారార్చన రథసంస్కారము మరియు రథాంగ హెరీమము సాయంత్రం రథోత్సవము, 15వ తేదీన ఉదయం గురవయ్యల ఆటలు, గొలుసు తెంపుట, సాయంత్రం వసంతోత్సవము, కంకణ విసర్జన, 16వ తేదీన శ్రీ మాల సహిత మల్లేశ్వర స్వాముల విగ్రహాలను నెరనికి గ్రామానికి చేర్చడంతో ఉత్సవ కార్యక్రమాలు ముగుస్తాయని ఆలయ వేద పండితులు పురోహితులు నేరనికి నేరనికి తాండ కొత్తపేట దేవరగట్టు ప్రాంతాల ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పై విధంగా జరిగే కార్యక్రమానికి భక్తకోటి మహాషయులు పాల్గొని శ్రీ మాల సహిత మల్లేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని వారు సూచించారు.

**బన్నీ ఉత్సవం:-** దసరా పండగ రోజు అర్ధరాత్రి బన్నీ ఉత్సవాలలో భాగంగా కొండపై ఉన్న మాళ మల్లేశ్వరస్వామికి నెరణికి,నేరణికి తండా కొత్తపేట గ్రామాల భక్తులు అత్యంత వైభవంగా కళ్యాణం జరిపిస్తారు. ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఎత్తయిన కొండ పై నుంచి మెట్లు దిగుతూ కిందకు ఊరేగింపుగా తీసుకొస్తారు. ఆ ఉత్సవ విగ్రహాలు జైత్రయాత్ర పేరుతో ఆలయ ప్రాంగణంలో ఉన్న ప్రదేశానికి చేరుకొనే సమయంలో దాదాపు 20 గ్రామాల భక్తులు జైత్రయాత్రలో కర్రల సమరం బన్నీ ఉత్సవంలో పాల్గొంటారు. దీక్షతో, నియమ నిష్టలతో ఎంతో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించే మూడు గ్రామాల భక్తులు పల్లకిలో విగ్రహాలను 30 గ్రామాల భక్తులు తాకకుండా నివారించేందుకు కర్రలతో భద్రత పాటిస్తారు. అప్పుడే కర్రలతో పల్లకి చుట్టు భక్తులు కర్రలతో డిర్ర..గోపరాక్..."బహు పరాక్" అంటూ కేకలు వేస్తూ అగ్గి దివిటీల వెలుగులో, పరుగులు తీస్తారు. ఆ సమయంలో వందల మంది భక్తుల తలలు పగులుతాయి. రక్తం గాయాలతో అలానే కొందరు స్వామి వార్ల భంఢారాన్ని(పసుపు) ను గాయాలపై పూసుకొని కర్రల సమరంలో పాల్గొంటారు. అలా స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను దట్టమైన అటవీ ప్రాంతంలోని "ముళ్ళ బండ" వద్దకు చేరుకుంటారు. ఆ ప్రాంతంలో భక్తులు విగ్రహాలకు పూజలు చేస్తారు. అనంతరం అక్కడినుంచి రాక్షసుల (పడ)గుండ్లు వద్దకు వెళ్తారు అక్కడ నుండి స్వామి వార్ల విగ్రహాలు అటవీ ప్రాంతంలో ఉన్న జమ్మిచెట్టు (శమీవృక్షం) వద్దకు చేరుకొంటారు. అక్కడ భక్తుల చేతిలో ఉన్న కర్రలు ఆయుధాలు కిందకు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం అక్కడి నుండి ఎదుర్కోసమన్న గుడి వరకు తిరిగి ఊరేగింపుగా అదే కర్రల సంబరంతో చేరుకొని అక్కడ తెల్లవారుజామున కార్ణీకంలో భాగంగా అందరూ ఎదురుచూసే భవిష్యవాణిని తెలియజేస్తారు. ఈ విధంగా బన్నీ ఉత్సవం జైత్రయాత్ర తిరిగి స్వామివారి పల్లకి యధా స్థానానికి చేరుకోగా జైత్రయాత్ర ముగుస్తుంది.

**విజయదశమి బన్నీ ఉత్సవాలకు సర్వం సిద్ధం:-** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన కర్నూలు జిల్లా ఆలూరు తాలూకా హొళగుంద మండలంలోని దేవరగట్టు లో వెలసిన మాల మల్లేశ్వర స్వామి దసరా బన్నీ ఉత్సవాల జైత్రయాత్ర కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష మరియు ఎస్పీ బిందు మాధవ్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తికొండ కలెక్టర్, డీఎస్పీ వెంకట్రామయ్య, సీఐ శ్రీనివాస్ నాయక్, ఎస్ఐలు నరసింహులు ,బాల నరసింహులు తదితరులు బన్ని ఉత్సవాల చైత్ర యాత్ర కోసం ఆయా గ్రామాలలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి ఇబ్బంది ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి భద్రతా సిబ్బందిని ఏర్పాటుచేసి ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను, మరియు ప్రకాశవంతమైన లైటింగులను,భక్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఈ ఉత్సవాల కోసం ఇప్పటికే ఆంధ్ర కర్ణాటక తెలంగాణ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు దేవరగట్టుకు చేరుకున్నారు. వారికి ప్రత్యేకంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆస్పరి మఠము నందు అన్నదాన కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేశారు. బన్ని ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భక్తులు ప్రజలు అధికారులకు సహకరించాలని వారు కోరారు.

## మహానందిలో సిఐడి డైరెక్టర్ పూజలు

**మహానంది అక్టోబర్ 11 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో సి ఐ డి డైరెక్టర్ శ్రీ నగేష్ దంపతులు పూజలు నిర్వహించారు. శుక్రవారం శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆనవాయితీ ప్రకారం యాగశాలలో అర్చకులు కండువాకప్పి స్వామివార్ల ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం చేశారు. ఆయన వెంట సి ఐ డి ఎస్ ఐ భరత్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ సుధీర్,రామిరెడ్డిలు వున్నారు.



## పబ్లిక్ లైబ్రరీని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం





**మణుగూరు అక్టోబర్ 11 సూర్య న్యూస్:** ముత్యాలమ్మ నగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ఐటీఐ కాలేజ్ ప్రాంగణంలో పబ్లిక్ లైబ్రరీని శుక్రవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నిర్మాణం జరిగి ప్రారంభం కాకుండా నిరూపయోగంగా ఉన్న గ్రంధాలయంను విద్యార్థులకు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి, పుస్తక పఠన అభిరుచి ఉన్నవారికి ఉపయోగపడాలని తహశీల్దార్ రాఘవరెడ్డి కృషితో నేడు ప్రారంభోత్సవానికి నోచుకుందన్నారు. గ్రామంలోని యువత, విద్యార్థులు, ఉద్యోగ అభ్యర్థులు, చదువుల మీద ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరి కోసం లైబ్రరీ మంచి వనరుగా ఉండనుందన్నారు. ఇందులో పుస్తకాలు, పత్రికలు, పోటీ పరీక్షల సాధన పుస్తకాలు, జనరల్ నాలెడ్జ్ ఇతర విషయాలపై సమాచార పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యంగా యూపీఎస్సీ, టీపీఎస్సీ ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఇది అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీఓ టి. శ్రీనివాసరావు, ఎంపిఓ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఎస్సై రంజిత్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి దుర్గామతా ఆలయంలో అపచారం

**హిందూపురం అక్టోబర్ 11సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర రఘు నాథ వీరభద్ర స్వామి ఆలయంలో ఆచారాలకు విరుద్ధంగా కార్యక లాపాలు నిర్వహిస్తు ఆలయనికి అపచారం చేస్తున్నారు. లేపాక్షి అంటేనే సనాతన హిందూ ధర్మం పట్ల శిల్ప కళ నైపుణ్యత గలిగిన ఆలయం సాక్షాత్తు శ్రీ రాముడు నడయాడిన నేల ప్రతి ఒక్కరికి గుర్తుకు వస్తుంది కానీ మన హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా దేవాలయంలో పనిచేస్తున్న దేవాదాయ శాఖ, పూరవస్తూశాఖ కు సంబంధించిన ఉద్యోగులు హిందూ ఆచారాలకు విరుద్ధంగా దేవాలయంలో కార్యక్రమాలు చేయడానికి అనుమతిస్తున్నరు .ఆలయం మధ్యలో పాదరక్షలు (చెప్పులు) వేసుకుని పవిత్రమైన దేవాలయాన్ని అపవిత్రం చేస్తున్నారు. సినిమా మరియు సీరియల్ సంబంధించిన వారికి ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడం. అసలే బ్రహ్మోత్సవాలు నడుస్తున్న సమయం లో సినిమాలు, సీరియల్ల కు అనుమతులు ఇవ్వడం ఈయన అవినీతి కి నిదర్శనం. పవిత్రమైన దేవాలయంలో చుట్టూ చెప్పులు వేసుకొని ఆలయ ప్రాంగణం లో కలియ తిరగడం ఆక్షేపం, సినిమా సీరియల్ కి అనుమతి ఇస్తూ ఎవరు వచ్చిన నేను చూసుకుంటా అంటూ దేవాలయంలో ఉన్నటువంటి దుర్గదేవి,వీరభద్ర స్వామి దేవి దేవతల విశిష్టతను కోల్పోయే విధంగా ఇతను వ్యవహరిస్తున్నారు. గతంలో కూడా ఇదే జరిగింది అయినా సంబంధిత అధికారులు మాత్రం చర్యల తీసుకోకపోవడం విడ్డురం గా ఉంది కొన్ని నెలల కిందటే భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లేపాక్షి దేవాలయానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో హిందూ ఆచారాలతో ఇక్కడికి విచ్చేసి దర్శనం చేసుకుని లేపాక్షి చరిత్ర తెలుసుకొని ఎంతో సంతోషించి వెళ్లిన సంగతి అందరికీ తెలిసిందే అలాంటి దేవాలయంలో ఇలాంటి నీచమైన సంస్కృతి కి తెరలేపుతున్న పురవస్తూ శాఖ ఎం టి ఎస్ రాము పై సంబంధిత అధికారులు విచారణ జరిపి ఇతనిపై తగు చర్యలు తీసుకోవాలి అని స్థానిక హిందూ సంఘాల నాయకులు కోరుచున్నారు. ఆలయ మేనేజర్,రాము పై చర్యలు తీసుకొని పక్షం లో స్థానిక బి జె పి, భజరంగ్దాల్, హిందూ సంఘాల తొ కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టుతామని నాయకులు పేర్కొన్నారు.



# అబ్దుల్లా పురంలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

### భూతదయ పరమాత్మ కృపకు పాత్రులను చేస్తుంది...నిత్యతృప్తదాస్ జీ ఇస్కాన్ ధర్మ ప్రచారకులు

**వెలుగోడు అక్టోబర్ 11సూర్య న్యూస్** భగవంతునిపై అపారమైన భక్తి, నమ్మకంతో పాటు, సర్వభూతములపై దయకలిగి ఉండడం భగవంతునికి దగ్గరయ్యే మార్గాలని, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ జీ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, వెలుగోడు మండలం, అబ్దుల్లా పురం గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం కార్యక్రమాలు ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు ఉదారు రామలింగేశ్వర రెడ్డి, ఎన్.వెంగళ రెడ్డి, రఘుస్వామి రెడ్డి, ఎ.శివశంకర రెడ్డి, వి.బాలసంజీవ రెడ్డి, రామకృష్ణ, ఎన్.నాగలక్ష్మీ, వి.లింగమ్మ, సుబ్బమ్మ, పి. సరస్వతమ్మ, ఉదారు సుభద్రమ్మ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.







సూర్య
శనివారం 12 అక్టోబర్, 2024

## మహిషాసుర మర్ధనిగా దుర్గమ్మ తల్లి

**జగ్గయ్యపేట అక్టోబర్ 11 సూర్యన్యూస్** పట్టణంలోని మార్కండేయ బజార్లో ఏర్పాటుచేసిన అమ్మవారు మహిషాసుర మర్దినిగా శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు.ఆశ్వయుజ శుద్ధ దశమి తిథి,శ్రవణా నక్షత్రంతో కలిసిన రోజున దసరా పండగ జరుపుకుంటారని శ్రీనివాస్ (రంగుల)గురుస్వామి తెలిపారు.తోట బజారులో కాళీ మాతను శరన్నవారాత్రుల్లో తొమ్మిదో రోజున విశేష అలంకరణ చేశారు.దుర్గాపురంలో అమ్మవారి ఆలయంలో విశేష పూజలు,హోమాలు జరిగాయి.నకాశి బజారులో ఉన్న కనక దుర్గ ఆలయంలో జరిగిన హోమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.తెలుగు వారు దసరాని పది రోజులు జరుపుకుంటారు.దసరా ముందు నవరాత్రులు దుర్గ పూజ ఉంటుంది. తెలంగాణాలో ఈ తొమ్మిది రోజులు పాడ్యమి నుండి నవమి వరకు భక్తి ప్రపత్తులతో బతుకమ్మ ఆడుతారు.



## అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**బాలికల హక్కులకు రక్షణ అవసరం**

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 11సూర్య న్యూస్** సమాజ ప్రగతికి పునాది అయిన బాలికల హక్కులను హరించకుండా పూర్తి రక్షణ కల్పించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ఇాడుగల ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. రమణయ్య పేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కుమారులతో సమానంగా కుమార్తెలను మోచే వ్యక్తిత్వం రావాలన్నారు. సరైన స్ఫూర్తితో భవిష్యత్తు పట్ల సానుకూల దృక్పథంతో ఎదగడానికి తగిన వాతావరణం కల్పించాలని అన్నారు.బాల్యవివాహాలు తగవని స్కానింగ్ లో ఆడపిల్ల అని తెలియగానే పిండ దశలో హత్యలను నివారించాలని అన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించాలని ప్రసాద్ నాయుడు తెలిపారు.అనంతరం బాలికలకు పుస్తకాలు, పెన్నులు,మిఠాయిలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, కుమార్ యాదవ్, రాజా తదితరులు పాల్గొన్నారు.



## ఆ ఈవో రూటే సపరేటు..!

**బాధ్యతలు తీసుకున్న 10 రోజులకి ఏసీ రూము సపరేట్..!**

**క్యాబిన్ చేయించుకున్న ఐ క్లాస్ ఈవో..?**


**విజయవాడ అక్టోబర్ 11 సూర్య న్యూస్** విజయవాడ బ్రాహ్మణ వీధిలో ఉన్నటువంటి శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో బాధ్యతలు తీసుకున్న 10 రోజులు గడవక ముందే తన ఆఫీసు రూమ్ లో ఏసీ. సపరేట్ క్యాబిన్ ఏర్పాటు చేయించుకున్న ఐ క్లాస్ ఈవో... విజయవాడ నగరంలో ఎంతో చరిత్ర ఉన్నటువంటి. పాత శివాలయం దేవస్థానంలో కొన్నిచోట్ల వర్షానికి నీళ్లు కారిపోయి విగ్రహాలు పాడైపోతున్న సరే పట్టించుకునే వారు లేరు.. ఉదాహరణకు చెప్పుకుంటూ పోతే.. కార్తీక మాసంలోలక్షలాది మంది దర్శించుకునేందుకు వచ్చినటువంటి అయ్యప్ప స్వామి వారి ఆలయంలో పైనుండి వర్షం నీళ్లతో కారిపోతుంది.. దాన్ని పట్టించుకునే నాధుడు లేడు.. శివాలయంలో ఆంజనేయ స్వామి వారి దగ్గర మరియు ఆ పక్కనే ఉన్నటువంటి ఇష్టకామేశ్వరి అమ్మవారు మూలవిరాట్ విగ్రహాల పైన వర్షాకాలం నీళ్ళు పడి అనేక నెలలుగా పాడైపోతున్న సరే పట్టించుకోని నాధుడు లేడు... శివాలయం లోకి వచ్చే భక్తులు కాళ్లు శుభ్రం చేసుకునే స్థలం దగ్గర ఒక శుద్ధి ఉండదు..అక్కడ పంపులు సరిగ్గా ఉండవు... అక్కడ ఉన్న పాలకమండలి కమిటీ వారు కూడా అభివృద్ధిపై దృష్టి పెట్టటం లేదు..అటువంటి వాటిపై శ్రద్ధ పెట్టి దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికివచ్చినటువంటి ప్రభుత్వ ఉద్యోగి ఆలయ అధికారి ఈవో..ఆలయంలో ఈవోగా తన చేయవలసిన అభివృద్ధి పనులు పక్కనపెట్టి తన కూర్చొని రెస్ట్ తీసుకునేందుకు ఏసీ రూముని ఏర్పాటు చేయించుకున్నారు అంటే ఈ ఈవో ఎంతటి సుఖానికి అలవాటు పడ్డాడో అర్థం అవుతుంది.ప్రస్తుతం పాత శివాలయం ఈవో. గతంలో చేసినటువంటి ఆలయాలులో అక్కడ చేసినటువంటి అభివృద్ధి.. అక్కడ మరి ఏమన్నా జరిగినివా అనే విషయాలపై ఫోకస్ పెట్టి పూర్తి ఆధారాలతో మరో సంచికలో...



## ఆర్టీసీ డిపో అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలి

**ఎమ్మెల్యే తాతయ్యకు ఆర్టీసీ సిబ్బంది వినతి పత్రం**

**జగ్గయ్యపేట అక్టోబర్11 సూర్యన్యూస్** ప్రజా అవసరంల నిమిత్తం జగ్గయ్యపేట డిపో అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు శుక్రవారం ఆర్టీసీ సిబ్బంది డిపో స్థితి గతులను తెలియజేస్తూ వినతి పత్రం ఇచ్చారు.డిపో గ్యారేజి పాతబడిపోయి వర్షము వచ్చినప్పుడు మొత్తం షెడ్లు అన్నీకురిసి బస్సులు రిపేరు చేసే చోట నీళ్ళు నిలిచి తోడిపోస్తున్న ప్పటికీ నీట ఊట ఏర్పడి మళ్ళీ నీళ్ళు వెంటనే వస్తున్నవి.అదేవిధముగా డిపో లోని డిపోమేనేజర్ ఆఫీసు, కంప్యూటర్ సెక్షన్, సెక్యూరిటీ సెక్షన్ మరియు ఉద్యోగుల రెస్ట్ రూమ్ సంబందించిన భవనాలు అన్నీ పాతబడిపోయి పెచ్చులు ఊడి పడిపోతున్నాయి. డిపోలో కనీసం ఒక్క ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సు ఒక్కటి కూడా లేనందున ఉన్న హైర్ బస్సులు రానప్పుడు బస్సులు పెట్టలేని పరిస్థితి మరియు ఎవరైనా శుభకార్యాలకు,వేడుకలకు అద్దెకు అడిగినప్పుడు కేవలం పల్లెవెలుగు బస్సులు మాత్రమే ఇస్తున్నారు అందువలన ప్రయాణీకుల రద్దీ ఉన్నప్పుడు అదనపు సర్వీసులు తిప్పలేక మరియు శుభకార్యాలకు, వేడుకలకు బస్సులు ఏర్పాటు చేసినప్పుడు స్పేర్ బస్సులు లేక ఉన్న సర్వీసులు రద్దు చేస్తున్నారు రాష్ట్ర వ్యాప్తముగా అన్ని డిపోలకి సూపర్ లగ్జరీ బస్సులు కొత్తవి వచ్చినప్పటికీ జగ్గయ్యపేట డిపోకి కొత్త బస్సులు తీసుకొనుటలో అధికారులు సరిగా స్పందించలేదు. బస్సుల రిపేరునిమిత్తం కావలసిన స్పేర్ పార్టులు తెప్పించుటలో అధికారులు విఫలమైనందున బస్సులు సరైన కండిషన్ లో లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందికి గురి అవుచున్నారు.ఈ కారణముల వలన 60 ఏళ్ళు పూర్తిచేసుకున్న జగ్గయ్యపేట డిపో మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్ధకముగా మారనున్నది. అందువలన డిపో అభివృద్ధికొరకు ప్రత్యేక చొరవ తీసుకొని ఉన్నతాధికారులతో చర్చించి ప్రజా అవసరముల నిమిత్తం జగ్గయపేట డిపో అభివృద్ధికి కృషి చేయాలని ఆర్టీసీ సిబ్బంది ఎమ్మెల్యేకు వినతి పత్రం ద్వారా తెలియజేసారు.ఆర్టీసీ వారు ఇచ్చిన వినతి పత్రం పరిశీలించిన అనంతరం వెంటనే ఆర్టీసీ ఆర్ఎం తో ఎమ్మెల్యే మాట్లాడారు. వచ్చేవారం జగ్గయ్యపేట రావాలని క్షేత్రస్థాయిలో జగ్గయ్యపేట డిపో బస్టాండ్ మరియు కొత్త సర్వీసులో గురించి క్షుణ్ణంగా తెలుసుకొని అన్నింటి గురించి ఒక కార్యచరణ రూపొందించి ఆర్టీసీ వారి సమస్యలు కచ్చితంగా పరిష్కరించాలని ఆర్ఎంకు తాతయ్య తెలియజేసారు.



## బతుకమ్మా.. బతుకమ్మా.. ఉయ్యాలో

# అంబరానంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు...

**ఆటపాటలతో సందడి చేసిన మహిళామణులు**

**మణుగూరు అక్టోబర్ 11 సూర్య న్యూస్:** తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ వేడుకలు.. మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా మహిళలు తలంట్టు స్నానాలు చేసి పొద్దంతా ఉపవాసం ఉండి భక్తిశ్రద్దలతో వైభవంగా తంగేడు, టేకు, తామర, బంతిపూలు, గునుగు, చామంతి, రుద్రాక్షలు, మందార, నూరు వరహాలు, గుమ్మడి, తిరోక్క పూలతో బతుకమ్మ ను పేర్చారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో గల శ్రీ శ్రీ శ్రీ వైకుంఠ సీతారామ చంద్ర స్వామివారి ఆలయం వద్దకు సాయంత్రం మహిళలు యువత చేరుకొని ఆలయం ముంగిట తులసి మొక్కను నాటి దాని చుట్టూ అందంగా పేర్చి గౌరమ్మలతో చేసిన బతుకమ్మలను పెట్టారు. దీనితో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. బతుకమ్మ పాటలకు మహిళలు, యువతులు, చిన్నారులు, ముసలివారి సైతం అడుగులో అడుగులు వేస్తూ.. చప్పట్లు



కొడుతూ రాత్రి 11 గంటల వరకు చిందులు వేశారు. ఈ వేడుకలను చూసేందుకు రెండు కళ్ళు చాలవన్నట్లుగా చూపర్లు తమ చరవాణి లో బంధించి పరవశించి పోయారు. అనంతరం గౌరమ్మలతో చేసిన బతుకమ్మలను చెరువు ఘాటు వద్దకు తీసుకెళ్లి పోయిరా.. బతుకమ్మా.. మళ్ళీరావమ్మా..



అంటూ నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మకు ఎంతో ప్రీతికరమైన సత్తుపిండి చేసి ప్రసాదాలగా స్వీకరించారు.

### వరప్రదాయిని దుర్గాదేవి అమ్మవారికి

## ప్రత్యేక పూజలు

**దుర్గాదేవి పూజలో పాల్గొన్న శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు శిరీష**


**ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న ఎమ్మెల్యే కార్యాలయం**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 11 సూర్య న్యూస్** విజయవాడ రూరల్ వరప్రదాయిని శక్తిస్వరూపిణి శ్రీ దుర్గాదేవి అమ్మవారికి విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని నేత్రపర్వంగా జరిగిన పూజల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆయన సతీమణి శిరీష పాల్గొన్నారు.దురాచారాలను దుర్మార్గాలను దుస్థితులను రూపుమాపే శక్తిస్వరూపిణి దుర్గామాత ఆశ్వయుజ శుద్ధ అష్టమి దుర్గాష్టమిగా మిక్కిలి శ్రేష్టమైన పర్వదినం అయిన శుక్రవారందుర్గాస్వరూపిణిగా అమ్మవారిని అలంకరించి షోడశోపచారాలతో ఆరాధించారు.అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు అనంతరం తీర్థప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుని కార్యాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది భయానికి అసలైన విరుగుడు దుర్గాదేవి' నామస్మరణే దుర్గాదేవిని ఆరాధించడం వలన సకల దుర్గతులు నశిస్తాయని భక్తుల విశ్వాసం అమ్మవారిని ఆరాధిస్తూ ఉండటం వలన దారిద్ర్యం దుఃఖం నశించడమే కాదు, భయం కూడా నివారించబడుతుంది. విజయం సిద్ధిస్తుంది సకల సంపదలతో పాటు ఆయురారోగ్యాలు చేకూరుతాయి.లోక కళ్యాణార్ధం శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ పూజ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా శ్రీ కొండలమ్మ అమ్మవారు

**పెడన అక్టోబర్ 11 సూర్యన్యూస్:** లోక కళ్యాణం కోసం మహిషాసురుని వధించి మహిషాసుర మర్ధిని గా అమ్మవారి ని అలంకరించటంతో భక్తులు అమ్మవారిని కొలిచేందుకు బార్లు తీరారు.మహర్నవమి సందర్భంగా మహిళలు ,వేలాదిగా తరలివచ్చి శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. పాల పగుళ్ళతో, కుంకుమార్చనతో ,అమ్మవారిని కొనియాడారు. భజనలు ,కోలాటాలతో, ఆలయ ప్రాంగణం అంతా మారు మోగింది. వివిధ సాంస్కృత కార్యక్రమాలతో, భక్తులకు కనువిందు కలగజేసాయి. మహిషాసుర మర్దనిగా అమ్మవారి భక్తులకు దర్శనం ఇవ్వటంతో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భక్తులు బార్లు తిరారు.ఈ క్రమంలో ఆలయ ఈవో ఏ కొండలరావు ,ఉత్సవ కమిటీ సభ్యులు ,భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ,తగిన ఏర్పాట్లు చేశారు.వచ్చిన భక్తులకు ప్రసాదాలు అందించారు.శ్రీదేవి శరన్నవరాత్రులు రేపటి విజయదశమి తో ముగియనుంది రేపటి దినమున అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అవతరించినన్నారు.



### పీ.డీ.ఎస్.యు 50 వసంతాల

## పోస్టర్స్ ఆవిష్కరణ

**ఆనంద నిలయం వార్డెన్ లోవరాజు ఆవిష్కరణ**

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 11సూర్య న్యూస్** కాకినాడ స్థానిక ఆనంద నిలయం హాస్టల్లో పి.డి.ఎస్. యు. 50 వసంతాల సభలు పోస్టర్స్ ఆవిష్కరణ నిర్వహించారు.కాకినాడ స్థానిక ఆనంద నిలయం హైస్కూల్ హాస్టల్ లో వార్డెన్ వి.లోవరాజు, మాజీ పిడిఎస్యు నాయకులు కోనసీమ జిల్లా ఎస్సీ, ఎస్టీ. టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి నాగబత్తుల శ్రీనివాస్, యుటిఎఫ్ రామచంద్ర పురం టౌన్ అధ్యక్షులు వీరేంద్ర ఆవిష్కరించారు.పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్ధూ తదితరులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1974 అక్టోబర్ లో ఏర్పడిన పిడి ఎస్ యు 2024 అక్టోబర్ నాటికి 50 ఏళ్ళు నిండిన సందర్భంగా దేశ వ్యాప్తంగా విప్లవ విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు ఉద్యమం కర్తవ్యాలను రూపొందించుకునే లక్ష్యంతో సభలు సమావేశాలు నిర్వహించాలని విద్యార్థి లోకానికి పిలుపు ఇచ్చారు. శాస్త్రీయ విద్య లక్ష్యంగా విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని లేని పోరాటాలను పిడి ఎస్ యు నిర్వహించింది. ఉద్యమానికి పునాది రాయిగా ఉస్మానియా అరుణ తార అణు భౌతిక శాస్త్రంలో గోల్డ్ మెడలిస్ట్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, వరహాలు, రంగవల్లి, నీలం రామచంద్ర రెడ్డి, చేరాలు చాంద్ పాషా, కోలా శంకర్, శ్రీపాద శ్రీహరి వంటి నేతలను రాజ్యం, మతోన్మాద శక్తులు కలిసి హత్య చేసాయి. ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించినా విద్యార్ధులు మరింత ఉత్తేజంతో పనిచేసారు. ఆనాటి శ్రీకాకుళ, గోదావరి లోయ, నక్సల్ బరి మరియు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాల ప్రేరణతో దోపిడీ, పీడన లేని సమాజం కోసం విముక్తి పోరాటాల్లో ప్రగతిశీల విద్యార్థులు ఉద్యమాల వైపు అడుగులు వేసారు.భారతదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుంది అని మోడీ ప్రకటించి అశాస్త్రీయమైన హేతుబద్ధత లేని పుక్కిటి పురాణాలతో నిండి వున్న నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చారు. తార్కిక జ్ఞానం లేని చిలక జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాలను సిలబస్ గా తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలను బ్రాహ్మణ అగ్రహారాలుగా మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు ఏర్పడిన పి డి ఎస్ యు తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుంది. 50 వసంతాల సందర్భంగా విద్యార్థులను చైతన్యం చేయడానికి కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, ఈశ్వర్ , కిషోర్ ,యశ్వంత్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ధ(స)రా ఘాతం..!

**సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న నిత్యావసర ధరలు... సగటు సామాన్యుడు బ్రతికేదెలా...?**

**ఘాటెక్కిన ఉల్లి..కిలో టమాటా ఏ100... మార్కెట్ కు వెళ్లాలంటే భయపడుతున్న జనం**

**మణుగూరు అక్టోబర్ 11 సూర్య న్యూస్:** మండలంలో ధ(స)రా పండుగ వేళా నిత్యావసరాలు, కూరగాయ ధరలు ఆకాశానంటుతున్నాయి.మణుగూరు పట్టణంలో మళ్ళీ కూరగాయల ధరలు బాగా పెరిగి పోతున్నాయి.సామాన్యుడు ఏమికొనలేని పరిస్థితి. ఏ దుకాణానికి వెళ్లిన ధరల భారం తప్పడం లేదని సామాన్య మహిళలు వాపోతున్నారు. దీనితో మార్కెట్ కు వెళ్లాలంటే బయపడవల్సిన పరిస్థితి నెలకొంది. దేవుడికి దీపం వెలిగించే నూనెల దగ్గర నుండి వంట చేసే నూనెలు, కంపెనీలను బట్టి కిలో రూ.30 నుండి రూ.50 వరకు పెరిగింది. దేవుడికి కొట్టే కొబ్బరి కాయలు కూడా చిన్నవి అయితే రూ.20 ఇకపై సైజ్ ను బట్టి రూ.20 నుండి రూ.35 వరకు అమ్ముతున్నారు. అంతే కాకుండా రోజు వారీ ధరల్లో కూడా పెరుగుతూ వ్యత్యాసం వుంటుందని కిరాణా నిర్వాహకులు తెలియజేస్తున్నారు. మణుగూరు మండలంలో కిరాణా దుకాణాల్లో నిత్యావసర సరుకుల వ్యత్యాసం చూపిస్తూ వినియోగదారుల దగ్గర భారీగా దండుకుంటున్నారు. ఈ రోజు ఉన్న ధర రేపు ఉండదని రోజుకో రేటు చెపుతూ దోచుకుంటున్నారు. దసరా పండుగ నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు పెరగడంతో సామాన్యుల ఇండ్లలో పండుగ వాతావరణం కష్టతరంగా మారింది.

**ఉక్కిరిబిక్కిరి అవుతున్న సామాన్యులు:–** నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు పెరగడంతో సామాన్యుడు



భగ్గుమంటున్నాడు. కూరగాయలు, పప్పులు, నూనెలు, బియ్యం ఇలా ఒక్కటేంటి దేనిని పట్టుకున్న షాక్ కొట్టేలా పరిస్థితి ఉంది. ఒకప్రక్క పిల్లల చదువులు, మరో వైపు మార్కెట్లో పెరిగే ధరలతో ఇంట్లో దసరా హడావుడి లేకుండా పోయింది. నిత్యావసర సరుకులు, ఇంటి అద్దెలు, ఇతర ఖర్చులకు అరకొర సంపాదించే సామాన్యుడి జీతం నెల తిరిగే సరికి ఆవిరై పోయి, అప్పులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దినసరి కూలి సరేసరి. నిత్యావసర సరుకుల పెరుగుదల పై ప్రభుత్వం నియంత్రణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా సరుకులు ధరలు పెంచేస్తున్నారు. ఫలితంగా సామాన్యుడు పెరిగిన ధరలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. గత పండుగ దగ్గర నుండి ధరలు ఈ దసరా పండుగ సీజన్లో



పెరిగిన ధరలు వ్యయాలతో కుటుంబ బడ్జెట్ తలకిందులవుతుంది. కిలో ఉల్లి రూ.70, కిలో టమాటా రూ.100, ఇంకా అన్ని రకాల కూరగాయలు కిలో రూ. 60 నుండి 80 వరకు ధరలు పలుకుతున్నాయి. దీనితో సామాన్య ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇలా ప్రభుత్వాలు మారినా, సామాన్య ప్రజల, పేదవారి జీవితంలో వెలుగులు నింపలేకపోతున్నారు.ఈ ప్రభుత్వాల మధ్య పేదవాడి జీవితం నలిగి పోతూనే ఉంటుందని సామాన్య ప్రజలు వాపోతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### డాక్టర్ బాదం బాలకృష్ణ జన్మదిన సందర్భంగా

## మెగా రక్తదాన శిబిరం

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 11సూర్య న్యూస్** కాకినాడ రామారావు పేట లోని లైన్స్ క్లబ్ హాల్ నందు శుక్రవారం లైన్స్ పూర్వపు జిల్లా గవర్నర్ డాక్టర్. బాదం బాలకృష్ణ



పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇ. వి. వి ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. బాదం బాలకృష్ణ ఈ శిబిరంలో తన పుట్టినరోజు సందర్భంగా 88వసారి రక్తదానం చేసి రక్తదానం చేసిన వారందరికీ స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా లైన్స్ పూర్వపు గవర్నర్ మాదిరెడ్డి బాబూజీ రావు, 2వ వైస్ డిస్టిక్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాస్, క్లబ్ సెక్రటరీ పి వి ఎస్ ఎన్ కుమార్, ట్రెజరర్ నేరెళ్ల మురళి, జి ఎల్ జగన్నాథరావు, జీవీఎస్ గాంధీజీ, పెదిరెడ్డి ఉమామహేశ్వరరావు, నూలు నాగలక్ష్మి, వడ్డది మూర్తి, మేడిశెట్టి వెంకటరమణ, పద్మ తులసి, మధురవాణి, ఉమాదేవి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మహిషాశి మర్దినిగా సుంకలమ్మ



**పామిడి అక్టోబర్11 సూర్య న్యూస్** దేవీ నవరాత్రులు సందర్భంగా పామిడి మండల గజరంపల్లి గ్రామంలో వెలిసినటువంటి సుంకలమ్మ దేవి ఆలయంలో శుక్రవారం మహిషాసుర మర్దినిగా దర్శన మిచ్చారు అమ్మవారిని దర్శించు కునేందుకు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి అనంతరం భక్తాదులు మాట్లాడుతూ గతంలో ఇక్కడ చిన్న అమ్మవారు ఫోటో పెట్టుకుని ఇక్కడ పూజ చేసేవారు సుధాకర్ స్వామి కష్టంతో భక్తాదుల సహకారంతో 70 లక్షల ఖర్చు చేసే దేవాలయం కట్టించారంటే ఆషామాషీ విషయం కాదు భక్తిని అడ్డం పెట్టుకొని ఇలాంటి పూజారి ఉంటే కాక అందర్నీ కలుపుకొని పోవడం చాలా సంతోషంగా ఉందని భక్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు ఆలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బుడగజంగం కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రొద్దుటూరు అక్టోబర్ 11 సూర్య న్యూస్** స్థానిక బుడగ జంగం కాలనీలో వెలసిన శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ పరమేశ్వరీదేవి ఆలయం నందు దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న అన్నదానంలో ఈ సంవత్సరం 5000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ప్రార్థించారు.

### నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన

## ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం




**గుంతకల్లు అక్టోబరు 11 సూర్య న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దసరా పర్వదినం నాడు నియోజకవర్గ ప్రజలందరికీ అమ్మవారి ఆశీర్వాదం నిండుగా ఉండాలని కోరారు. అలాగే ప్రజలందరూ సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇంటిల్లిపాది ఆనందంగా గడపాలను ఆయన కోరారు.

### రక్తదాన శిబిరం ఏర్పాటు

## అభినందనయం సామినేని

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 11 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల సహాయార్థం నందిగామ టీం పవన్ ఆర్మీ ఆధ్వర్యంలో



మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ప్రభుత్వ విప్ జనసేన నాయకులు సామినేని ఉదయభాను అన్నారు నందిగామ పట్టణం క్లాత్ మర్చంట్ హాల్ నందు టీం పవన్ ఆర్మీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని శుక్రవారం స్థానిక జనసేన నాయకులతో కలిసి మాజీ ప్రభుత్వవిప్ జనసేన నాయకులు సామినేని ఉదయభాను ప్రారంభించారు ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తేదిన జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని జరగవలసిన ఈ రక్తదాన కార్యక్రమం వరదల కారణంగా నేడు జరిగిందని ఈ మెగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. రక్తాన్ని దానం చేయడం అంటే మరొకరి ప్రాణాన్ని కాపాడటమేనని అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అలాంటి దానాన్ని చేయడానికి ముందుకు వచ్చిన దాతలకు పేరుపేరునా అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో టీం పవన్ ఆర్మీ ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ నందిగామ జనసేన పార్టీ ఇన్చార్జి తంబళ్లపల్లి రమాదేవి నందిగామ 20వ వార్డు కౌన్సిలర్ తాటి కృష్ణ, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ జంగాల శ్రీనివాసరావు (వాసు) స్థానిక నాయకులు పుప్పాల భరత్ సాయి పూరంశెట్టి నాగేంద్ర, తాటి శివకృష్ణ, సుర సత్యనారాయణ నందిగామ టీం పవన్ ఆర్మీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యం

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హతే లేదు...ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాలపై జగన్మోహన్ రెడ్డి పగబట్టారు

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 11 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం. ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాలను అభివృద్ధి చేయకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంతంపై పగబట్టారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రాంతంలో పరిశ్రమలు రాకుండా అడ్డుకున్నారని ముఖ్యంగా అమరావతి రాజధానిని చేయటాన్ని జీర్ణించుకోలేక జగన్మోహనరెడ్డి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత కూడా లేదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసే వరకు ప్రతి కార్యకర్త యుద్ధంలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని దత్త కళ్యాణమండపంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆధ్వర్యంలో క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు మండల పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు మైలవరం నియోజకవర్గ ఎన్డీఏ మహాకూటమి ముఖ్యనేతల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం పట్టభద్రులకు ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు తో పాటు మాజీమంత్రి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం శాసనమండలి సభ్యులు, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) పాల్గొన్నారు. ముందుగా అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు






మాట్లాడుతూ ఏపీని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధోగతి పాలు చేశారని అన్నారు. అతని విధానాల వల్ల రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. వరదల్లో కూడా బురద రాజకీయాలు చేయటం జగన్ నైజమన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు కనీసం వీసమెత్తు సాయం కూడా చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై మహాకూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశాడని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ గల వ్యక్తి ఆలపాటి రాజా అన్నారు. సార్వత్రిక ఎన్నికల తరహాలోనే ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామని అన్నారు. సీఎం చంద్రబాబు వంద రోజుల్లో ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. స్నేహితులు, బంధువులు సన్నిహితులు అందరికీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి చైతన్యపరిచి అందరూ మహాకూటమి బలపరిచిన అభ్యర్థి రాజా గారికి ఓట్లను వేసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో జరగబోయే కృష్ణ గుంటూరు జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా తనను ఎంపిక చేసిన చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత అన్న నందమూరి తారక రామారావు నడయాడిన ప్రాంతంలో తాను ఎన్నికల్లో పోటీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చేస్తున్న పరిపాలన తీరు మనందరికీ గర్వకారణం అన్నారు. వాళ్ళ నాయకత్వంలో ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నా విజయానికి అండగా ఉండాలని కోరారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం శాసనమండలి సభ్యులు టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) తదితరులు మాట్లాడుతూ ఆలపాటి రాజా కి అందరూ ఐకమత్యంగా కృషి చేసి ఘనవిజయం అందించాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో జగన్మోహనరెడ్డి విధానాల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు ఎంతో కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులు ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యాపార వ్యవస్థలో విలువలు

## పెంచిన వ్యక్తి రతన్ టాటా

### సంతాప తీర్మానంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్

**విజయవాడ అక్టోబర్ 11 సూర్య న్యూస్** ప్రపంచ పారిశ్రామిక ధీరుడు, అత్యంత నిరాడంబరుడు, దేశం గర్వించదగ్గ ప్రముఖ వ్యాపారవేత్త, టాటా గ్రూప్స్ అధినేత, సమాజ




సేవకులు, పద్మ విభూషణ్ దివంగత రతన్ టాటా మరణం పట్ల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి సంతాపం తెలిపారు. గొల్లపూడిలోని దత్త కళ్యాణ మండపంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం సంధర్భంగా స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు తో పాటు, మాజీమంత్రి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) , విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) , శాసనమండలి సభ్యులు, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు , మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) ఎన్డీఏ మహాకూటమి నేతలు, తదితరులు శుక్రవారం రతన్ టాటా మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారంతా కొద్దిసేపు మౌనం పాటించారు. రతన్ టాటా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన చేసిన సేవలను స్మరించారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ రతన్ టాటా జీ టాటా గ్రూప్‌ను అనేక సంవత్సరాలుగా అంకితభావం, దృక్పథం మరియు సమగ్రత కారణంగా భారతీయ పారిశ్రామికరణ పై ప్రభావం చూపగలిగారని ఎన్ని సవాళ్లు ఎదురైనా అలానే ముందుకు సాగి ఎన్నో విజయాలను అందుకున్నారు టాటాల వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రపంచమంతా విస్తరించి, 'టాటా'ను ఒక గొప్ప బ్రాండ్?గా మలిచారని భారతదేశ ఆర్థిక వ్యవస్థకు యువతరం ఉద్యోగ కల్పనకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని భారతీయ పారిశ్రామిక ప్రపంచంలో ఆయన పెంపొందించిన విలువలు తరాలకు స్ఫూర్తినిచ్చి మార్గాన్ని నిర్దేశిస్తాయి అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఈ సందర్భంగా తన నెట్టెం రఘురాం సంతాపం తెలిపారు.

## సమస్య తీర్చిన గుమ్మునూరు ఈశ్వర్



**పామిడి అక్టోబర్ 11 సూర్య న్యూస్** పట్టణంలో గత నాలుగో వార్డ్ అంబేద్కర్ కాలనీ నందు కొద్ది రోజుల నుంచి మంచినీటి సమస్య ఉందని నాలుగో వార్డ్ రవి అధికారులకు తెలియజేయడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి గోపాల్ ఆదేశాల మేరకు గతంలో పనిచేయని మోటార్ తొలగించి కొత్త మోటర్ ఏర్పాటు చేశారు అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ పామిడి మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కి నీటి సమస్య ఉందని తెలియజేయడంతో ఇది కార్యదర్శులు చెప్పి పరిష్కరిస్తానని చెప్పారు వెంటనే స్పందించి నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు తెలియజేయడంతో స్పందించి కాలనీలో నీటి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేటు బస్సుల దోపిడీని అరికట్టలేని

## ఆర్టీఏ అధికారులు

**ప్రొద్దుటూరు అక్టోబర్ 11 సూర్య న్యూస్** స్థానిక సిపిఎం పార్టీ కార్యదర్శి సత్యనారాయణ మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రైవేటు బస్సులు హైదరాబాదు బెంగళూరు విజయవాడలనుంచి ప్రొద్దుటూరు కి ఒక్కొక్క వ్యక్తి నుంచి 1500 వందలు మొదలుకొని 3000 రూపాయలు మరి ఆన్లైన్లో వసూలు చేస్తా ఉన్నారు పండుగల సందర్భంగా పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారు ఏ ఒక్క బస్సు కూడా అధికారులు ఆపి



ప్యాసింజర్లను ఎంత పే చేశారు అని అడిగిన పాపాన పోలేదు ప్రజలు కడుతున్న పన్నులతో లక్షల జీతాలు తీసుకుంటూ ప్రజల కోసం పనిచేయకపోవడం బాధాకరమని అన్నారు కానీఅధికారులు (క్వాటరు ) మామూలు బస్సు ఓనర్ నుంచి తీసుకుంటూఅంటే మూడు నెలలకు ఒకసారి మామూలు తీసుకొని ప్రైవేటు బస్సులను గాలికి వదిలేశారు పైగా ఈ చార్జీలు చాలావు అన్నట్లుగా లగేజీలు నింపి గూడ్స్ వెహికల్ మాదిరిగా నడుపుతున్న ప్రైవేటు బస్సులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు మౌనంగా ఉన్నారు. ఈ లగేజీల వలన బస్సు ఏదైనా ప్రమాదానికి గురి అవుతే ప్యాసింజర్ల పరిస్థితి ఏమిటని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో సిపిఎం శాఖ కార్యదర్శి లక్ష్మయ్య శివ పాల్గొన్నారు.


# ఏం కొనేటట్టు లేదు...ఏం తినేసేటట్టు లేదు...!

### పండుగ పూట నిత్యావసర సరుకుల ధరల మంట....నిత్యావసరాలు,వంట నూనెల ధరలు పైపైకి

### మరోవైపు తగ్గేదేలే అంటున్న కూరగాయల ధరలు ...అధిక ధరలకు పండ్లు,పూల అమ్మకాలు...?

### పండుగ పూట బెంబేలెత్తుతుతున్న పేదలు, మధ్యతరగతి కుటుంబ ప్రజలు

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 11సూర్య న్యూస్:** దసరా పండుగ వేళ సామాన్య, మధ్య తరగతి ప్రజలలో పండుగ వాతావరణం కనిపించడం లేదు. దసరా పండుగ సందర్భంగా నిత్యావసర వస్తువుల ధరలు, నూనెల ధరలు తగ్గుతాయని భావిస్తే నిత్యవసర వస్తువుల ధరలు, నూనెల ధరలు అందుకు భిన్నంగా ఆకాశాన్ని తాకడం ప్రతి ఒక్కరికీ షాక్ కు గురిచేస్తుంది. ఇప్పటికే కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి








కూరగాయలు కొనుగోలు చేయాలంటేనే ప్రజలు ఇబ్బంది పడే స్థితిలో ఉన్నారు. ఇక ఈ సమయంలో పండుగ వేళ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, నూనెల ధరలతో పండుగ పూట కాస్త పస్తులుండేలా ధరలు ఆకాశాన్నంటా యని నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి పిండివంటలు చేసుకునే పరిస్థితి లేదని సామాన్య ప్రజలు వాపోతున్నారు. దసరా, దీపావళి వంటి పెద్ద పండుగల సమయంలో వంట నూనెల ధరలు కూడా భారీగా పెరిగి మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా ధరలు ఉన్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. ధరల పెరుగుదలకు తోడుగా పండ్లు,పూల ధరలు సైతం పైపైకే దసరా పండుగ నేపథ్యంలో కూరగాయలు నిత్యవసర సరుకుల ధరలకు తోడుగా పండ్లు,పూల ధరలు సైతం అమాంతం పెరిగి నిత్యవసర సరుకులకు తోడుగా పెరిగి మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు నిత్యవసర ధరలపై నియంత్రణ చేపట్టి మధ్యతరగతి కుటుంబ ప్రజలకు ఒకింత ఆదుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. మరి నూతనంగా ఏర్పడినప్పుడు నిత్యవసర ధరలను నియంత్రించటంలో సానుకూలంగా స్పందిస్తుందా లేదా వేచి చూడాలి మరి...!

సూర్య

శనివారం 12 అక్టోబర్, 2024

## దసరా బన్నీ ఉత్సవాన్ని ప్రశాంతంగా

# జరుపుకుందాం

**ఆలూరు నియోజకవర్గం ప్రజలకు,అధికారులకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 11 సూర్య న్యూస్:** రాష్ట్రంలోనే ఎంతో విశిష్టత కలిగి, ఆధ్యాంతం అందరూ ఎదురుచూసే దసరా దేవరగట్టు బన్నీ ఉత్సవాలను భక్తులు ప్రజలు శాంతియుతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని ఆలూరు నియోజక వర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవా రం ఆయన ఆలూరు నియోజకవర్గం లోని ప్రజలకు,వివిధ శాఖల అధికారులకు, మాల మల్లేశ్వర స్వామి భక్తులకు దసరా బన్నీ ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలందరికీ ఆ అమ్మవారి చల్లని దీవెనలు ఉండాలని, ముఖ్యంగా రైతులకు ఈసారి వారు వేసిన పంటలలో అధిక దిగుబడులు వచ్చి రైతులకు లాభదాయకమైన పంట ఉత్పత్తులతో పాటు, గిట్టుబాటు ధరలు కూడా రైతులకు తగ్గట్టుగా ఉండి సుఖసంతోషాలతో వెలసిల్లేలా ఆ అమ్మవారు కరుణ చూపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పండుగ నాడు ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో తులతూగాలని, దేవరగట్టు లో జరిగే శ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామి దసరా బన్నీ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, స్వామివారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. అలాగే శనివారం అర్ధరాత్రి జరిగే దేవరగట్టు శ్రీ మాల సహిత మల్లేశ్వర స్వామి వేడుకలకు కూడా తాను హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో ఆంధ్ర కర్ణాటక తెలంగాణ తదితర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు దేవరగట్టు ప్రాంతానికి వస్తుంటారని వారికి అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారని, దేవరగట్టుకు వచ్చే భక్తులు అధికారులకు స్థానిక ఆలయ కమిటీ నిర్వాహకులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో బంధు ఉత్సవాలు జరిగేలా చూడాలని కోరారు.



## కుంకుమపువ్వు సాగును పరిశీలించిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట అక్టోబర్ 11 సూర్య న్యూస్** వాతావరణానికి అనుకూలమైన కొత్తరకం పంటలను మన ప్రాంతంలో కూడా సాగయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సూచించారు. జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామానికి చెందిన రైతు నిమ్మగడ్డ రవీంద్రబాబు చేపట్టిన కుంకుమపువ్వు సాగును శుక్రవారం తాతయ్య పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాశ్మీర్లో సాగే ఈ కుంకుమపువ్వు సాగు జూన్ నుంచి డిసెంబర్ వరకు పువ్వు వస్తుందని ఆయన తెలిపారు.కాశ్మీర్ లో ఉన్న వాతావరణానికి జగ్గయ్యపేట ప్రాంతంలోని వాతావరణానికి సెట్ అయ్యే విధంగా ఆర్టిఫిషియల్ వాతావరణం ఏర్పాటు చేసి ఈ సాగు చేస్తున్నట్టు రైతు వివరించారు.ఖర్చుతో కూడుకున్న కుంకుమపువ్వు దుంపలను కాశ్మీర్ నుంచి ప్రత్యేకంగా తెప్పించినట్లు తెలిపారు.డిసెంబర్ కల్లా ఈ పువ్వులు రావచ్చని రవీంద్రబాబు తెలిపారు.




## మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు

# దసరా శుభాకాంక్షలు

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 11 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ధర్మ స్థాపనకు నిదర్శనంగా, విజయాలను అందించే విజయ దశమిగా దసరా పండుగను దేశవ్యాప్తంగా జరుపు కుంటారని ఆయన అన్నారు.దసరా రోజున శు భసూచకంగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేసే సాంప్రదాయం గొప్పదన్నారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ,పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ,అలయ్-బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం దసరా పండుగ ప్రత్యేకత అని భాస్కర్ రావు అన్నారు. తెలంగాణ స్ఫూర్తితో దేశం ప్రగతిబాటలో నడువాలని ఆకాంక్షించారు. విజయ దశమి స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని దసరా సందర్భంగా భాస్కర్ రావు కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రగతి పథంలో నడిపించారని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ ఎస్ శ్రీరామరక్ష అని నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు



## లైంగిక యుద్ధవీరులకు కండోమ్ లే రక్షణ కవచాలు

**-కోర్ సంస్థ ప్రతినిధి తులసి**

**ప్రతి స్వరం ఎయిడ్స్ పై వినిపించాల్సిందేనంటూ హితోపదేశం**

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 11సూర్య న్యూస్:** లైంగిక యుద్ద వీరులకు కండోమ్ ఒక రక్షణ కవచమని కోర్ సంస్థ ప్రతినిధి తులసి అన్నారు. శుక్రవారం ఎర్రవారిపాలెంలో కోర్ సంస్థ ప్రతినిధులు హెచ్.ఐ.వి ఎయిడ్స్ వంటి సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ అసురక్షితమైన లైంగిక విధానాల తోను, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల రక్తాన్ని ఇతరులకు మార్పిడి చేసినా, వారికి వాడిన సిరంజ్ లను ఇంకొకరికి వాడిన ఈ వ్యాధి తప్పకుండా ఇతరులకు సంక్రమిస్తుందన్నారు. ఎయిడ్స్ వ్యాధి కలిగిన వారు క్రమ రహిత జ్వరముతోను, బరువు తగ్గడం, విరేచనాలు వంటి లక్షణాలను కలిగి ఉంటారన్నారు. క్షణికాల ఆవేశానికి గురైన ఎంతోమంది యువత ఎయిడ్స్ వ్యాధి బారిన పడి, తమ జీవితాలను అర్ధాంతరంగా బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆమె తన బాధను వ్యక్తం చేశారు. లైంగిక యుద్ధ వీరులకు కండోమ్ ఒక రక్షణ కవచం లాంటిదన్నారు. స్త్రీ,పురుషులు లైంగిక సంపర్కంలో కండోమ్లను తప్పనిసరిగా వాడాలన్నారు.సంస్థ ప్రతినిధి సరస్వతి మాట్లాడుతూ సుఖ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ ఆరోగ్య స్థితిస్థాపకతను గౌరవించేలా రక్త పరీక్షలు చేసుకోవాలన్నారు. ఎయిడ్స్ వంటి భయంకరమైన సుఖ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలన్నారు. మలద్వారం ద్వారా జరిగే స్వలింగ సంపర్క విధానాలు సుఖ వ్యాధులకు సోపానాలుగా మారుతాయన్నారు. యోని శుభ్రత ను పాటించాలని సూచిస్తూ,సెక్సువల్ ట్రాన్స్మిటెడ్ డిసీజెస్ వంటి సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోకోర్ ప్రతినిధి విజయలక్ష్మి, ఏ ఎన్ యం కుసుమకుమారిమహిళా పోలీస్ యం ఎన్ హెచ్ పి తదితరులు పాల్గొన్నారు.




# సుల్తాన్ శాసిస్తే జరగాల్సిందే అంటున్న టక్కు లీడర్..?

## టక్కు లీడర్ సంపాదన అవినీతి సంపాదన..!

**పామిడి అక్టోబర్ 11 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి ఓ టక్కు లీడర్ ఎవరేం చెప్పినా ఏ అధికారి వచ్చినా నా రూటే సపరేట్ అంటున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే అధికార పార్టీలోని సుల్తాన్ నాయకుడు గతంలో గంజాయి మంత్రి అంటు పగడ్బాలు పలికిన టక్కు లీడర్ ఇప్పుడు నాకు పదవి కావాలి అంతా నేనే,నేను చెప్పిందే వేదం అంటున్నా టక్కు లీడర్ అతని పై చర్యలు తీసుకునే నాదుడే లేడా అని జనసేన ,తెలుగుదేశం బిజెపి పార్టీ కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు.ప్రతి నెల ఒకటో తారీకు నుంచి 10 వ తారీకు వరకు అనంతపురం పట్టణంలో మకామ్ వేసి నెలకు నూటికి పది రూపాయలు వడ్డీ తీసుకుని అవినీతి సామ్రాజ్యాన్ని స్థాపించుకున్నట్టు బలమైన ఆరోపణలు ఉన్నాయి.వడ్డీ వ్యాపారమే ధ్యేయంగా పెట్టుకున్న సుల్తాన్ నాయకుడు అటు ఎమ్మెల్యేకు ఇటు కూటమి నాయకులకు చెడ్డపేరు తేవడమే గాక నా ఇష్టం ఎవరైనా నా మాట వినాల్సిందే లేకపోతే పార్టీ కార్యాలయానికి ఫిర్యాదు చేస్తానని యదేచ్చంగా చెప్పడం గమనార్హం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ రాష్ట్ర హెూం మంత్రి అధిక వడ్డీలు తీసుకునే వారిపై చర్యలు తీసుకోవాలని చెబుతున్న ముఖ్యమంత్రి మాటలు బేఖాతారు చేస్తూ ఎవరైనా నా దగ్గరికి డబ్బు కావాలంటే 10 రూపాయలు వడ్డీతోపాటు ఏదైనా ఒకటి తాకట్టు పెట్టాల్సిందేనని అంటున్నాడు.చర్యలు తీసుకోకూడదా అంటే ఎవరు ఎవరు అడుగుతున్నారు కానీ పామిడిలో ప్రతి ఒక్కరికి టక్కు లీడర్ గురించి తెలుసు ఎందుకంటే అతనికి ఎక్కడా ఏమాత్రం వడ్డీ వ్యాపారాలు చేసుకునే దానికి పర్మిషన్ లేదు యదేచంగా ఎందుకు వ్యాపారాలు చేస్తున్నాడంటే అధికారులకు మామూలు ఇస్తున్నాడని బలమైన ఆరోపణలు ఉన్నాయి.ఏది ఏమైనా ఇప్పటికైనా ఈ టక్కు లీడర్ పై చర్యలు తీసుకొని బాధితులను కాపాడాలని పామిడి ప్రజలు కోరుతున్నారు.



## మహిషాసుర మర్దినీ అలంకారంలో

# గ్రామ దేవత మంచాలమ్మ

**మంత్రాలయం అక్టోబర్11 సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఉన్న గ్రామ దేవత మంచాలమ్మ ను మహిషాసుర మర్దినీ అలంకారం లో శుక్రవారం దర్శనమిచ్చారు.దేవీ శరన్న వరాత్రుల ఉత్సవాల లో భాగంగా ఎనిమిదవ రోజు గ్రామ దేవత మంచాలమ్మ కు వేద పాఠశాల విద్యా ర్థులు చే వేద మంత్రాలు పఠిస్తు నది జలాల తో అభిషేకం మహా పంచామృతాభిషేకం నిర్వహించి కుంకుమ అర్చన నిర్వహించారు. గ్రామ దేవత మంచాలమ్మ ను ,వివిధ రకాల పుష్పాలతో తో సుందరంగా అలంకరించి శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థుల మంగళారతి నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ముందుగా మంచాలమ్మ ను దర్శించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి కిమొక్కులు చెల్లించుకున్నారు.



## బాలాజీ పేట గ్రామంలో...

# బతుకమ్మ విగ్రహ ఏర్పాటు

**మహబూబాబాద్ అక్టోబర్ 11 సూర్య న్యూస్:** బయ్యారం మండలం బాలాజీ పేట గ్రామం లో పెద్దమ్మ తల్లి దేవాలయం ముందు వరదయ్యకుంట చెరువు కట్ట వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బయ్యారం ఎస్ ఐ కె. తిరుపతి గురువారం రాత్రి బతుకమ్మ విగ్రహం ఆవిష్కరించినట్లు గ్రామస్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ తెలంగాణ బతుకమ్మ తల్లీ మన అందరికి ఆరధ్య దైవం అని,మహిళలు ఎంతో ఉత్సాహంగా జరిపే మొదటి పండుగ అని అన్నారు.విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు సంఘం వారికి ఎస్ఐ అభినందించారు.ఈ కార్యక్రమం లో తోకల వెంకన్న, వీరన్న,యాకంభ్రం,సురేష్,రమేష్, వేణు సంఘా పెద్దలు పాల్గొన్నారు.



## తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**హలహర్వి అక్టోబర్ 11సూర్య న్యూస్** ప్రతి ఒక్కరూ తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలని హలహర్వి సబ్ పోస్ట్ మాస్టర్ ఏ భాస్కర్ అన్నారు.శుక్రవారం




హలహర్విలోని జనంలోకి మనం కార్యక్రమం ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నార్మల్ సేవింగ్స్,రికరింగ్ డిపాజిట్,సుకన్య సమృద్ధి యోజన,కిసాన్ వికాస్ పత్ర,టైం డిపాజిట్,పోస్టల్ ఇన్సురేన్స్,ఐపిపిబి డిజిటల్ సర్వీస్,అతి తక్కువ రూ,520 తీ పది లక్షల రూపాయలు యాక్సిడెంట్స్ ఇన్సురేన్స్ మొదలైనవి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రహ్లాద స్వామి,సిద్ధరామగౌడ్, శేకు ఉసేన్,మాధురి, శ్రావణీ, పృద్వి,శ్రీనివాసులు తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులకు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి

# పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 11సూర్య న్యూస్** త్వరలో జరగనున్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల నిమిత్తం కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు శుక్రవారం జగన్నాధపురం తన క్యాంపు కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాలా పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికలో పోటీచేసే కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో నెగ్గించేందుకు కూటమి శ్రేణులు కృషి చేయాలని కూటమి శ్రేణులు ప్రతి ఒక్కరు గ్రాడ్యుయేట్స్ ఓటర్ నమోదు కార్యక్రమాని బాధ్యతగా నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, ఎస్.కె రహీమ్, ఒమ్మి బాలాజీ, పంతాది రాజు, తదితరులు పాల్గొన్నారు.



## అవిడిలో దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న

# ఎమ్మెల్యే సత్యానందరావు దంపతులు

**కొత్తపేట అక్టోబర్ 11 సూర్య న్యూస్:** కొత్తపేట మండలం అవిడి గ్రామం మార్కెట్ వీధిలోని ,చప్పిడి వారి పాలెంలో వేంచేసిన కనకదుర్గమ్మ అమ్మ వారిని నవ రాత్రుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కమలారాణి దంపతులు దర్శించుకున్నారు.పండితులచే వేదాశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్,ముత్యాల బాబ్జి,రెడ్డి రామకృష్ణ, సూరవారపు రామకృష్ణ,రెడ్డి తాతాజీ,రెడ్డి శ్రీనివాస్,అయిరెడ్డి రామారావు, ముదునూరి కన్నయ్య రాజు, రెడ్డి గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో

# ఘనంగా ఆయుధ పూజ

**పోలీసులు వినియోగించే ఆయుధాలు, వాహనాలకు ఎస్పీ వి.రత్న ఐపీఎస్ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు..**

**పుట్టపర్తి : అక్టోబర్ 11 సూర్య న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు ఘనంగా ఆయుధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పోలీసులు వినియోగించే ఆయుధాలు, వాహనాలకు జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం జిల్లా పోలీసు ఆయుధాగారం, మోటారు ట్రాన్సపోర్టు విభాగాల్లో దుర్గామాత చిత్రపటానికి జిల్లా ఎస్పీ గారు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలు, పోలీసులు ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీసులకు తమ విధులు, సేవల్లో విజయాలు చేకూరాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ దంపతులు, ఏఆర్ డీఎస్పీ జెడ్. విజయ్ కుమార్ , ఎస్బీ సి.ఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐ వలి, సి ఐ సునీత, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా మృతి కి ఘన నివాళ్లు

**దేవరపల్లి అక్టోబర్ 11సూర్య న్యూస్** రతన్ టాటా మృతికి జనసేన నాయకులు కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు రతన్ టాటా మృతికి నివాళులు అర్పిస్తు మన భరతదేశపు దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా (86) ఈ రోజు మృతి చెందారు. అయన ఒక పరిశ్రమకావెత్తే కాదు గొప్ప సమాజ సేవకుడు అయనకి వచ్చే లాభంలో 65 శాతం సమాజసేవకే ఖర్చు పెట్టేవారు. అలాంటి గొప్ప వ్యక్తి ఈ రోజు మన ముందు లేకపోవటం చాలా బాధకరం.. భారతీయ పారిశ్రామిక రంగంలో ఆయన ఒక దిగ్గజం అధికారంలో ఉన్న వారితో కూడా చాలా నిక్కచ్చిగా మాట్లాడే ధైర్యశాలి. ప్రపంచంలో అన్ని రకాల గుండు సూది నుంచి గూడ్స్ రైలు వరకు స్వాతంత్రం రాక ముందు నుంచి దేశంలోనీ ఉన్నత పరిశ్రమంగా టాటా స్టీల్ ప్లాంట్ స్థాపించి ప్రభుత్వానికి ఎనలేని వినియోగ అవకాశాలను అందించారు. అలాగే సామాన్యులకు అందుబాటులో ఉండే నిత్యవసర సరుకులు టీ పొడి నుంచి నీరు నుంచి సాల్ట్ వరకు అన్నీ నాణ్యమైన పదార్థాలు అందుబాటులోకి తెచ్చి ప్రజల నుంచి మంచి ఆప్యాయత పొందారు.అయన ఒక గొప్ప జాతీయవాది అయన చేసే అన్నీ వ్యాపారాలలోను అన్ని నిభందనాలు పాటిస్తూ టాటా గ్రూప్ పనితీరులో ఎన్నో సంస్కరనలు తీసుకొచ్చారు. అయన మృతి మన భారతదేశానికి తీరని లోటు అలాగే కరోనా సమయం లో కూడా ఆయన 1500 కోట్లు కరోనా నిర్మూలనకు ఖర్చు చేసారు ప్రపంచం లో ఎవరు కూడా ఆయనలాగా ఉండలేరు అలాంటి గొప్ప వ్యక్తి మృతి మన దేశానికి తీరని లోటు అని నియోజకవర్గ జన సేనఇన్చార్జి సువర్ణ రాజు అన్నారు. ఈ కార్యక్రమం లో దేవరపల్లి మండల ఉపాధ్యక్షులు శివనాగప్రసాద్ మరియు జనసేన నాయకులు పసుపులేటి ప్రసాద్ మాదవరపు వెంకటేశ్వరరావు దాసరి శేషు పోలుమాటి నాని జనసైనుకులు గంటా సురేష్, మన్నేన సతీష్, మడాల సుందర్ సింగ్, పుప్పాల ప్రసాద్, సిద్దా వెంకట్, లిఖిత్, ప్రవీణ్, మణికంఠ, జగదీష్, దినేష్ పాల్గొన్నారు.



# మోదుడే మోదుడు

## నిత్యావసర ధరలు పెరిగాయి

**ప్రతి ఇంటికి నెలకు ఐదు వేలు ఖర్చు పెరిగింది...కూటమి ప్రభుత్వానికి భయపడం**

**ప్రజాపక్షంలో పోరాడుదాం - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**

**ప్రొద్దుటూరు అక్టోబర్ 11 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలు అయింది.అప్పుడే ప్రజల వ్యతిరేకత మూటకట్టుకుంది అని ప్రొద్దుటూరు మాజీ





ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు.నిత్యావసర ధరల పెంపును నిరసిస్తూ శుక్రవారం ఆయన ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరలు అమాంతం పెరిగి సాధారణ వ్యక్తుల నడ్డి విరుస్తోంది. నాలుగు నెలల కాలంలో నే ధరల పెరుగుదల ప్రతి ఇంటికి ఐదువేల రూపాయలు అదనపు ఖర్చు వచ్చేలా చేసింది ఈ ప్రభుత్వం. ఆదాయం పెరగలేదు కానీ ధరలు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయి.మరో వైపు తక్కువ ధరకు మద్యం అంటూ ఒక క్వార్టర్ తాగే వాడిని రెండు ,మూడు క్వార్టర్లు తాగెలా చేసి అటు ఆదాయం దండుకోడమే కాక ప్రజారోగ్యాన్ని మరింత దెబ్బ తీసేలా కూటమి ప్రభుత్వం నడుస్తోంది అన్నారు.సూపర్ సిక్స్ అంటూ అబద్ధాలు చెప్పి అధికార.లోకి వచ్చిన చంద్రబాబు ఆ పథకాలు అమలు చేసేంతవరకు ప్రజాక్షేత్రంలో పోరాడతామని అన్నారు.అధికారులకు వినతి పత్రాన్ని ఇవ్వడం కాదు డైరెక్ట్ గా ప్రజల చెంతకే ప్రభుత్వ వైఫల్యాల ను తీసుకెళ్తానని అన్నారు.తమ పాలనలో ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కున్నారు అంటూ బాదుడే బాదుడు అంటూ డెబ్బై ఐదు ఏళ్ల వయసులో అధికారం కోసం కాలికి బలపం కట్టుకుని తిరిగారు.ఇప్పుడు ఏ చేత్తో కూడా ఇవ్వకుండా రెండు చేతులా దోచుకుంటున్నారు.ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతి రేకంగా తాము రాబోయే నాలుగున్నర సంవత్సరాలు ప్రజలతో మమేకమై చేసే పోరాటానికి ఎటువంటి సమస్య తెచ్చినా,ఎటువంటి కేసులు పెట్టినా మేము సంసిద్ధంగా ఉన్నామని అన్నారు.

## భక్తిశ్రద్ధలతో దసరా ఆయుధ పూజా కార్యక్రమం

**హొళగుంద అక్టోబర్ 11సూర్య న్యూస్:** విజయదశమి దసరా పండుగ సందర్భంగా ముందు రోజు నిర్వహించుకునే ఆయుధ పూజా కార్యక్రమాన్ని మండల కేంద్రం



హొళగుంద తోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆయుధ పూజ కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్ నివాసంలో వారి కుటుంబ సభ్యులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఆయుధ పూజలో భాగంగా బంగారు ఖడ్గంతో పాటు రకరకాల ఆయుధాలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు, విద్యుత్ కార్యాలయం నందు,ఎల్,ఎల్,సి దిగువ కాలువ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆయుధ పూజా కార్యక్రమాన్ని చేపట్టి నైవేద్యాలను సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు.అలాగే భక్తి భావంతో పండుగ పూట అందరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### నవరాత్రి ఉత్సవ అన్నదాన కార్యక్రమంలో

## పాల్గొన్న సిఐ నాగార్జున

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 11సూర్య న్యూస్:** మిర్యాలగూడ పట్టణంలోని 46వ వార్డు నెహ్రూనగర్‌లో దుర్గామాత నవరాత్రుల ఉత్సవ సందర్భంగా బీసీ సెల్ జిల్లా నాయకులు





శిఖిలాంబట్ల ప్రవీణ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూటౌన్ సీఐ నాగార్జున పాల్గొ న్నారు. ఈ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నరసన్న, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వరుణ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మహిషాసురమర్ధని అలంకృత జగజ్జననిని దర్శించుకున్న

## ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్



**విజయవాడ అక్టోబర్ 11 సూర్య న్యూస్** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజున జగన్మాత మహిషాసుర మర్దని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ సతీసమేతంగా శుక్రవారం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది, వేద పండితులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటం కృష్ణప్రసాద్ దంపతులకు అందించారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ పథసంచలనం

**నంద్యాల అక్టోబర్ 11 సూర్య న్యూస్** రాష్ట్రీయ స్వయం సంగ్ (ఆర్ఎస్ఎస్) స్థాపించి 100వ సంవత్సరంలో అడుగుడితున్న సందర్భంగా శుక్రవారం నంద్యాల జిల్లా



ఎర్రగుంట్ల గ్రామంలో ముఖ్యఅతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లా సంఘ చలక్ బి నీలకంఠ, నంద్యాల జిల్లా కర్యవహ విప్ర నారాయణ ఆధ్వర్యం లో పథసంచాలన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బోదిక్ ప్రముక్ గంగాధర్, జిల్లా సంపర్గ ప్రముఖ్ దస్తగిరి రెడ్డి, ఈ కాండ కార్యవహ లక్కలకుల చిన్న కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ అభిమానికి వైసీపీ పట్టణ అధ్యక్షుని పదవి

**వైసిపి పార్టీ బలోపేతమే మా లక్ష్యం ...ఉషశ్రీ నాయకత్వంలో నడుస్తాం రమాకాంత్ రెడ్డి**

**నూతన పట్టణ అధ్యక్షులు గోవిందమ్మ గారి శ్రీనివాసులు**







**సోమందేపల్లి అక్టోబర్ 11 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి టౌన్ వైసిపి పార్టీ అధ్యక్షులుగ గోవిందమ్మగారి శ్రీనివాసులు,ఉపాధ్యక్షులుగ నేసే మంజు ని నియమించారు సత్యసాయిజిల్లా వైసిపి ఇంచార్జ్ ఉషశ్రీ,ఈ సందర్భంగ శుక్రవారం సోమందేపల్లి మండల కేంద్రంలోని వైయస్ ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసారు వైసిపి నాయకులు,కన్వీనర్ గజేంద్ర ఆధ్వర్యంలో,నాయకులు రమాకాంత్ రెడ్డి సమక్షంలో పాలాభిషేకం చేసి,పూల మాలలు వేసారు,అనంతరం మీడియాతో రమాకాంత్ రెడ్డి మాట్లాడుతు వైసిపి పార్టీ ప్రజల పార్టీ అని,ఇక మిదుట ఒపెన్ రాజకీయాలే చేస్తాం,పార్టీ బలోపెతానికి కృషి చేస్తాం అన్నారు,పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతు నాపై నమ్మకంతో ఈ పదవీ అప్పగించిన మాజి మంత్రి ఉషశ్రీ కు ధన్యవాదాలని, అలాగే వైస్సార్సీపీ పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతాం, అనంతరం కోత్తపల్లి క్రాస్,అంబేత్కర్ సర్కిల్ లలో బాణా సంచా పేల్చి కన్వీనర్ గజేంద్ర, సీనియర్ వైసీపీ నాయకులు రమాకాంత్ రెడ్డి,జెడ్పిటిసి అశోక్, సోమందేపల్లి పట్టణ అధ్యక్షులు గోవిందమ్మ గారి శీన,ఉపాధ్యక్షుడు నేసే మంజులకు సన్మానం చేసారు వైసిపి నాయకులు,ఈ కార్యక్రమంలో, నరసింహమూర్తి, బ్రహ్మణపల్లి సర్పంచు జీలాన్,కోఆప్షన్ మెంబరు రఫిక్, వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,హెచ్ ఎం బాషా,సూర్యప్రతాప్ రెడ్డి,ఈమాంవలి,డిసి మారుతి, పోలేపల్లి హనుమంతు,లాలేపల్లి రవి, బాబావలి, కళ్యాణ్, జిపి, మాగేచెరువు డాక్టర్ బాబూ,మురళి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### శ్రీరాముల వారి గుడి కి తమ వంతు సాయం చేస్తానన్న

## కారణం రామానంద స్వామి



**చిలమత్తూరు (రూరల్), అక్టోబర్ 11 సూర్య న్యూస్.** మండల పరిధిలోని మరకొత్తపల్లి బీసీ కాలనీ నందు గత కొద్ది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి శ్రీరాముల వారి దేవాలయంను పరిశీలించి శ్రీరాముల వారి దేవాలయం కు తమ వంతుగా సహాయం చేస్తానని లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానంద స్వామి తెలియజేయడంతో బీసీ కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానంద స్వామి, బీసీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాష్ నగర్ లో ఘనంగా...

## సద్దుల బతుకమ్మ పండుగ



**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 11 సూర్య న్యూస్:** మిర్యాలగూడ పట్టణం తొమ్మిదవ వార్డు ప్ర కాష్ నగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ పండగను జరుపుకు న్నారు. తెలంగాణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతు న్నాయి. ఎనిమిది రోజుల పాటు ఒక్కో పేరుతో బతుకమ్మను పేర్చి ఆడిపాడిన ఆడపడుచులు,పిల్లలు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన పండుగ సద్దుల బతుకమ్మతో ముగిశాయి.తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని ఆడపడుచులు అన్నారు. పూలను,ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుమైన



పండుగన్నారు. దేశంలోనే ఎక్కడ లేని అరుదైన,అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తుచేసుకున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను వార్డులోజరుపుకున్నారు.ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు,వెలుగు నింపాలని కోరుకుంటు ఆటపాట చప్పులతో సద్దుల బతుకమ్మ ముందు ఆడారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, పెద్దలు,యువకులు,వార్డ్ ఇన్చార్జులు,ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు 2155 దరఖాస్తులు



**నంద్యాల అక్టోబర్ 11సూర్యన్యూస్** నంద్యాల జిల్లాలో 105 మద్యం షాపులకు గాను శుక్రవారం సాయంత్రం 7 గంటల సమయానికి 2155 మంది పోటీదారులు టెండర్ దాఖలు చేశారు అని జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్ తెలిపారు. నంద్యాల పరిధిలోని 24 మద్యం షాపులకు అత్యధికంగా 713 మంది టెండర్ వేశారు అని తెలిపారు. మద్యం టెండర్ ల ద్వార 43 కోట్ల రూపాయలు ఒక్క నంద్యాల జిల్లా నుండి ప్రభుత్వనికి ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరావు కి రాష్ట్ర స్థాయిలో

## విశిష్ట సేవా పురస్కారం అవార్డు

**అభినందనలు తెలియజేసిన శాసనసభ్యులు బత్తుల**





**తూర్పుగోదావరి /రాజానగరం అక్టోబర్ 11 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరావు కి రాష్ట్ర స్థాయిలో విశిష్ట సేవా పురస్కారం అవార్డు అందుకున్న శుభతరుణంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వారిని గౌరవ పూర్వకంగా కలిసి అభినందలు తెలియజేసారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నిరంతరం నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికై కృషి చేసి ప్రజల ఆత్మ బంధువుగా, రైతు బాంధవుడిగా, నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు నీరు అందించాలని ఉద్దేశంతో అనేక ప్రాజెక్ట్ లలో ముఖ్య భూమిక పోషించిన అపర భగీరథుడు గా పేరు పొందిన మా గురువు తనకాల నాగేశ్వర రావుని నిరంతర సేవాతత్పరతకు నిదర్శనమే "విశిష్ట సేవా పురస్కారం అవార్డు" అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజమండ్రి జిల్లా ప్రజలను దసరా శుభాకాంక్షలు

**:కలెక్టర్ పి ప్రశాంతి**



**రాజమహేంద్రవరం సిటీ అక్టోబర్ 11సూర్య న్యూస్:** దసరా వేడుకలు సందర్భంగా జిల్లా ప్రజలందరికీ దసరా పండుగ విజయదశమి శుభాకాంక్షలు తెలియ చేస్తూన్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని నవరాత్రుల సందర్భంగా ప్రతి ఇంటా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, జిల్లా ప్రజలు అందరిపై దుర్గా దేవి కృపా కటాక్షాలు ఉండాలని అమ్మవారిని కోరడం జరిగిందన్నారు. శక్తికి ధైర్యానికి ప్రతీక అయిన అమ్మవారి అవతారాలను నుంచీ స్ఫూర్తి పొందాలని, స్త్రీకి సమాన అవకాశాలు కల్పించేందుకు ముందడుగు వేయాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజమహేంద్రవరం జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్

**అపరిశుభ్రమైన మరుగుదొడ్లు (ఇన్-సానిటరి లెట్రిన్ ) లేని జిల్లాగా ప్రకటన**

**వీటిపై వరకూ అభ్యంతరాలను అక్టోబరు 24 వరకూ స్వీకరిస్తాం :జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 11సూర్య న్యూస్:** సర్వే ఆధారంగా తూర్పు గోదావరి జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్ మరియు అపరిశుభ్రమైన మరుగుదొడ్లు లేని జిల్లాగా10.10.2024 ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సుప్రీం కోర్టు వారీ ఆదేశాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 300 గ్రామ పంచాయతీలలో , రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, కొవ్వూరు, నిడదవోలు పురపాలక సంస్థల పరిధిలో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. సర్వే లో తూర్పు గోదావరి జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ ఎవ్వరూ లేరని, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు లేవని జిల్లా పంచాయితీ కార్యాలయము, జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయముల నుండి నివేదికలు అందాయని తెలియ చేశారు. సదరు నివేదికలు ఆధారంగా తూర్పు గోదావరి జిల్లాని మాన్యువల్ స్కావెంజింగ్ ఫ్రీ, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు లేని జిల్లాగా ప్రకటించడం జరిగినదని ఆమె తెలిపారు.

**అక్టోబర్ 24 వరకు అభ్యంతరాలు స్వీకరణ:** ఈ విషయంపై ఏమైనా అభ్యంతరములు ఉన్నచో ది.24.10.2024వ తేది లోపు సంబంధిత మున్సిపాలిటీకి మండల ప్రజా పరిషత్ అధికారులు ద్వారా మీ వివరములను జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ మరియు సాధికారత కార్యాలయము, ఆర్డీవో కార్యాలయం ఆవరణ,రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా వారికీ తెలియ చేయ వలసినదిగా కోరడమైనది.

**మహిషాసుర మర్దిని అలంకరణలో**

## గోరంట్ల చౌడేశ్వరి అమ్మవారు

**గోరంట్ల అక్టోబర్ 11 సూర్య న్యూస్** దేవి శరన్నవరాత్రులలో భాగంగా శుక్రవారం గోరంట్ల మండల పట్టణ కేంద్రంలో నడిబొడ్డున వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి అమ్మవారికి అలంకరించారు,



ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అలాగే భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తునభక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య



# పిజిఆర్ఎస్ ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ రద్దు

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**



**కర్నూలు అక్టోబర్ 11సూర్య న్యూస్** ఈ నెల 14 తేదీ పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు ఉన్న నేపథ్యంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కర్నూలు నగరం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లోనూ, డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" రద్దు చేస్తున్నందువల్ల, ఈ కార్యక్రమం కోసం జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి డివిజన్,మండల, జిల్లా కేంద్రాలకి రావద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## వరద బాధితులకు కావాల్సింది
# దొంగప్రచారాలు కాదు..సాయం ప్రత్తిపాటి

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 11సూర్య న్యూస్** ఇటీవల బుడమేరు వరదలకు సర్వం కోల్పోయిన విజయవాడ వరద బాధితులకు కావాల్సింది దొంగప్రచారాలు కాదు, సాయం అన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. విపత్తు సంభవించిన రోజు నుంచి బాధితులకు ప్రభుత్వం తరఫున ఉదారంగా సాయ ం అందిస్తున్నామని, అప్పుడు అడ్రెస్ లేని వైకాపా, జగన్ ఇప్పుడు తప్పుడు ప్రచారాలు చేయ డాన్ని ప్రజలే చీత్కరించుకుంటు న్నారన్నారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్య



మంత్రి సహాయ నిధికి చిలకలూరిపేట నియోజకవర్గంలోని వివిధ సంస్థల ప్రతినిధులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు రూ.20,36,116 విరాళాన్ని అందించారు. విరాళాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మీడియాలో మాట్లాడిన ఆయన వరదబాధితుల పేరిట బురదరాజకీయం చేస్తున్న వైకాపా నేతలు ముందు వారి అధినేత జగన్ ప్రకటించిన సాయ ం ఏమైంది, ఎంతమందికి లబ్ది చేకూర్చారో చెప్పాలన్నారు. నిత్యావసరాల నుంచి పరిహారం అందించడం వరకు యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం చేపట్టిందని దేశం మొత్తం కొనియాడుతున్న విషయం బ్లూబ్యాచ్‌కు మాత్రం కనిపించకపోవడం విచారకరమన్నారు. ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్స్ రూ.5 లక్షలు, చిలకలూరిపేట ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రూ.3.35 లక్షలు, చైతన్య లిటిల్ టాలెంట్ స్కూల్ రూ.2.50 లక్షలు, విజేత స్కూల్(గుంటూరు) రూ.2.50 లక్షలు, షేక్ అబ్దుల్ బాషా రూ.లక్ష, అశోక్ కాఫీ అండ్ జనరల్ స్టోర్ రూ.లక్ష, కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రూ.లక్ష, కల్లి వీరారెడ్డి రూ.లక్ష, శ్రీ చిలకలూరిపేట విద్యా సంఘం రూ.లక్ష, కొలిశెట్టి నాగరంగనాథ్ రూ.లక్ష, రంగనాధుల నాగేశ్వరరావు రూ.51,116, సీహెచ్ దుర్గారావు పార్వతీ రూ.50 వేల చొప్పున విరాళాలు అందించారు.

# పేట ICICI బ్యాంకులో రెండవ రోజు CID విచారణ





**చిలకలూరిపేట అక్టోబర్ 11 సూర్య న్యూస్** చిలకలూరి పేటలోని ఐసిఐసిఐ బ్యాంక్ CID విచారణ రెండవ రోజుకు చేరింది. ఈ మేరకు బ్యాంకులో సిబ్బందిని, ఖాతాదారులను ఒకరి తర్వాత ఒకరిని పిలిచి విచారిస్తున్నారు. మీరు బ్యాంకులో ఖాతా ఎప్పుడు తీసుకున్నారు, ఖాతాలో నగదు ఎంతవరకు ఉంటుంది, ఎంత నష్టపోయారనే విషయాలపై ఆరా తీశారు. ఈ అంశాలపై ఖాతాదారులను అధికారులు విచారిస్తున్నారు. విచారణ పూర్తయిన తర్వాత పూర్తి సమాచారం వెల్లడిస్తామని తెలిపారు.

## జగన్ అయిదేళ్ల పాలన, చేశామంటున్న
# అభివృద్ధికి రోడ్లే సాక్ష్యం: ప్రత్తిపాటి

**కనపర్రు నుంచి కేంద్రీయ విశ్వవిద్యాలయం వరకు రహదారి నిర్మాణానికి ప్రత్తిపాటి శంకుస్థాపన**

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 11సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం నాలుగు నెలల పాలనకు సంబంధించి మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చారు



మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు . ప్రజలు పాతాళానికి పడేసినా ఇంకా తానేదో చేశానంటున్న జగన్ ప్రగల్భాలకు వేల కోట్ల మేర గుంతలు పడిన, ధ్వంసమైన రోడ్లే సాక్ష్యమని చురకలు వేశారాయన. ఇదేనా ప్రజలకు జగన్ చేసి న మేలు అని ఎద్దేవా చేశారు. నాదెండ్ల మండలం కనపర్రు నుంచి ఇర్లపాడులోని కేంద్రీయ విద్యాలయం వరకు రహదారి నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. కనపర్రు నుంచి కేంద్రీయ విద్యాలయం వరకు రహదారి నిర్మాణానికి గాను రూ.40లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గతంలో ఏ ప్రభుత్వం ఉన్నా రోడ్ల నిర్వహణ, నిర్మాణం, విస్తరణకు కనీస నిధులు కేటాయించేవారని, వాటికి కూడా మంగళం పాడిన ఘనుడు జగన్ రెడ్డని అన్నారు. ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది కిలోమీటర్ల రోడ్లు ఇప్పుడు కనీసం గుంతలు పూడ్చే కార్యక్రమం కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. పెద్దఎత్తున కొత్త రోడ్లనిర్మాణం కోసం ఎదురు చూస్తున్నాయని, ఉపాధి హామీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో త్వరలోనే వాటన్నింటికో పరిష్కారం చూపించాల్సి ఉందన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న పల్లె పండుగ కార్యక్రమంలో ఇదేతరహా లోని గ్రామీణ సమస్యలు ఎన్నింటినో తీర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.

# అర్చకసభలో వైభవంగా మంత్రార్చన

**అర్చకసభల సంప్రదాయం కొనసాగిస్తాం : ఆలయ ఈవో కెఎస్ రామరావు వెల్లడి**

**విజయవాడ అక్టోబర్ 11 సూర్య న్యూస్ :** వివిధ ఆలయాల అర్చకులు ఏకకంఠంతో జగన్మాత చెంత చేసిన పారాయణం భక్తి జ్ఞానంతో మారుమోగింది. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో దసరా వేడుకల్లో భాగంగా శ్రీ మహిషాసుర మర్దిని అవతారంలో కొలువైన అమ్మవారిని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. శుక్రవారం శ్రీ మల్లికార్జున స్వామి మహామండపం లోని ఆరవ అంతస్తు లో అర్చక సభ వైభవోపేతంగా జరిగింది. పంచప్రాణాల్లో మొదటిది అర్చకుడి ప్రాణం. నడిచే హరి అర్చకుడు..అంటూ అర్చకులు ఇచ్చిన సందేశం, అర్చక సభలో వారు పాల్గొన్నందుకు వ్యక్తపరిచిన ఆనందంతో సభ సమ్మోహన భరితంగా సాగింది. వేదాలు, ధర్మాలు, సంప్రదాయాలు, ఆచరించడం, ప్రోత్సహించడం కొనసాగిస్తూనే ఉంటామని ఆలయ ఈవో కెఎస్ రామ రావు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో సనాతన ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నామని ఆయన చెప్పారు. ఆధ్యాత్మికతకు, వేదాలకు, విజయవాడ వేదిక అవుతుందని





ఈవో ఆకాంక్షించారు. అర్చక సభ వంటి గొప్ప కార్యక్రమాలు కొనసాగించడానికి దుర్గామాత తమకు శక్తినివ్వాలని రామరావు కోరారు. అర్చక సభలో పాల్గొన్న 175 మంది అర్చకులకు 4,500 రూపాయలు చొప్పున పారితోషకం అందించారు. అర్చక సభకు అధ్యక్షత వహించిన వహించిన వారికి 5000 రూపాయలు పారితోషకం అందించారు. ఈ సభలో ఆలయ కార్యనిర్వాహణాధికారితో పాటు ఆలయ అధికారులు, పండితులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టి. జి.భరత్**



**కర్నూలు అక్టోబర్ 11సూర్య న్యూస్** అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టి. జి. భరత్ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధిం చిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుం బానికి విజయాలు లభించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని,సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు అక్టోబర్ 11సూర్య న్యూస్** అమ్మవారి అనుగ్రహంతో జిల్లా ప్రజలంతా ఆయురా రోగ్యాలతో, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపు కోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, కర్నూలు జిల్లా సుభిక్షంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## దేవి నవరాత్రుల సందర్భంగా విజయవాడకు
# అమ్మవారి దర్శనార్థం కాలినడకన

**రోడ్లపై భక్తులు జాగ్రత్తలు పాటించవలెను:ఎస్పీ డి.నరసింహ కిషోర్**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 11సూర్య న్యూస్:** దుర్గామాత ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీయాత్ర సమయంలో తప్పక పాటించాలి హైవేల పై ప్రయాణించేటప్పుడు తగిన ట్రాఫిక్ రూల్స్ పాటించి, రోడ్డుకు ఎడమ ప్రక్కగా నడవవలెను.వేగంగా ప్రయాణించే వాహనాలతో జాగ్రత్తగా ఉండవలెను. సర్వీస్ రోడ్లను మాత్రమే ఉపయోగించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి రాజమహేంద్రవరం మీదుగా దేవి నవరాత్రుల సందర్భంగా విజయవాడకు అమ్మవారి దర్శనార్థం కాలినడకన వెళ్లే భవానీలకు భద్రత దృష్ట్యా త్రాగునీరు, విశ్రాంతి తీసుకొనుటకు షెల్టర్లు, అత్యవసర సమయంలో రోడ్ సేఫ్టీ మొబైల్స్ మరియు హైవే మొబైల్స్ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.



# ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**పల్నాడు అక్టోబర్ 11సూర్య న్యూస్** ఏపీ సమగ్ర శిక్ష సొసైటీ నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, ఏపీ మోడల్ స్కూల్స్ హాస్టల్లో బోధనేతర సిబ్బంది ఖాళీలను అవుట్ సోర్సింగ్ ప్రాతి పదికన భర్తీ చేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పల్నాడు డీఈఓ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. పాఠశాలల్లో హెడ్ కుక్ 6, అసిస్టెంట్ కుక్స్ 46, వాచ్ ఉమెన్ 5, స్కావెంజర్స్ 13, స్వీపర్స్ 15 ఉన్నాయన్నారు.



# ప్రతి బాలిక తప్పకుండా చదువుకోవాలి

**ఆడపిల్లల్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత....బాల్య వివాహాలు చేసుకోకండి**

**చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి : జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 11సూర్య న్యూస్** సమాజంలో ప్రతి బాలిక చదువుకోవాలని, ఆడపిల్లల్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సమగ్ర మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో అమలు చేస్తోందని తెలిపారు..ఆడపిల్లలను రక్షించుకోవాలని, మంచి చదువులు చదివించాలన్నది ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. మాతృ గర్భం నుంచి ఆడపిల్లలకు రక్షణ లేని పరిస్థితి నుంచీ ప్రతి దశలో వారిని కాపాడుకుంటూ, చదువుతో మంచి భవిష్యత్తును అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజంలో నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. అనేక మంది మహిళలు ఉన్నత పదవుల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాగే మన దేశ రాష్ట్రపతి ఒక మహిళ కావడం గర్వకారణమని కలెక్టర్ తెలిపారు.. అయితే ఇప్పటికీ మారుమూల ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో ఆడపిల్ల పట్ల కొంత వివక్ష ఉందని, అందువల్లనే బేటి బచావో బేటి పడావో పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు.. శిశు గృహ, బాలసదన్, మిషన్ వాత్సల్య వంటి పథకాల ద్వారా తల్లిదండ్రులు లేని పిల్లలకు, అనాథ పిల్లలను సంరక్షించడంతోపాటు వారికి విద్యను అందించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని కలెక్టర్ వివరించారు.. ఆడపిల్లల్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలు ఎవరైనా ఆపదలో ఉంటే 1098 కి ఫోన్ చేస్తే సహాయం అందుతుందన్నారు..అలాగే మహిళలు ఆపదలో ఉంటే 181 కు, పోలీసుల సహాయం కోసం 100 కు, జిల్లా బాలల మరియు మహిళల రక్షణాధికారి 9440814461 కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు..ఆడపిల్లలు ఏ విధంగా రక్షణ లేకపోయినా ఈ









నంబర్లకు ఫోన్ చేసి సహాయాన్ని పొందాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఈ ఫోన్ నంబర్లను అందరికీ తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే బాలికలు మహిళలు చట్టాల పట్ల పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. పిసిఎన్డిటి, బాల్యవివాహాల నిరోధక చట్టాలు ఎన్నో ఉన్నాయని, వీటి గురించి తెలుసుకుని వారి హక్కులను పరిరక్షించుకోవాలని సూచించారు..గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసి, లింగ్ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఆడపిల్ల అని తెలిసి అబార్షన్ చేయడం, బాల్య వివాహాలు చేయడం నేరం అని, వీటికి చట్టాలు, శిక్షలు ఉన్నాయని, వీటి గురించి తెలుసుకోవాలని కలెక్టర్ వివరించారు.. బాల్య వివాహాల వల్ల చిన్న వయసులోనే తల్లి కావడం వల్ల తల్లీ, బిడ్డ లకు ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు.. అందువల్ల బాలికలు బాల్య వివాహాలు చేసుకోవద్దని, బాగా చదువుకుని అన్ని విధాలా అభివృద్ధి సాధించాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం ఉందన్నారు.. బాలికలు విద్య పై దృష్టి పెట్టి, అభివృద్ధిని సాధిం చేందుకు పోటీ తత్వంతో ముందడుగు వేయాలని సూచించారు.. ప్రస్తుత సమాజంలో మహిళలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఈ అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని సామాజికంగా,ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధిని సాధించాలని సూచించారు.. బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండి తమకు తాము రక్షణ పొందాలని జేసీ సూచించారు. ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుకుం టున్నామని తెలిపారు.. న్నారు. బాలికల సంరక్షణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డీఎస్పీ శ్రీనివాస ఆచారి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఆర్టీసీ పొరుగు సేవల సిబ్బందికి
# నూతన వస్త్రాల బహుకరణ

**కావలి అక్టోబర్ 11 సూర్య న్యూస్** విజయదశమి పండుగ సందర్భంగా ఎపియస్ ఆర్టీసీ, కావలి బస్టాండ్ లో పనిచేస్తున్న పొరుగు సేవల సిబ్బందికి డిపో మేనేజర్ నూతన



వస్త్రాలను వితరణ చేశారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మరియు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్ లు తమ స్వంత నిధులతో బస్టాండ్ లో పొరుగు సేవల పారిశుధ్య కార్మికులు మరియు ఇతర కార్యాలయ సిబ్బంది 15 మందికి నూతన వస్త్రాలను అందజేశారు. పాతవూరు అయ్యప్ప దేవాలయం నిర్వహణ కమిటీ బాధ్యులు, విశ్రాంత యల్ఐసి అధికారి రవీంద్రనాథ్ చేతుల మీదుగా ఈ వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డియం శ్రీనివాసులు మాట్లాడుతూ ఇతర ఉద్యోగుల లాగే పొరుగు సేవలు సిబ్బంది దసరా పండుగ సంతోషంగా జరుపుకోవాలని చిరుకానుక అందజేశామని తెలిపారు.

## ఆదరణ కేంద్రంలో కాండ్ర సతీష్ నాయుడు కి ఘన సన్మానం

**బోగోలు అక్టోబర్ 11 సూర్య న్యూస్** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రంలో ప్రముఖ సంఘ సేవకులు కాండ్ర సతీష్




నాయుడు వారి సతీమణి శ్రీమతి తేజశ్వని ను ఘనంగా సన్మానించారు. తిరుపతి నుండి కావలి వెళుతూ దసరా పండుగకు పిల్లలకు పండ్లు పంపిణీ చేయాలని ఆదరణ కేంద్రం వచ్చిన సతీష్ నాయుడు ని పిల్లలు ఆనందంతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ నాయుడు ఆదరణ కేంద్రం శాశ్వత దాత అని ప్రతినెలా ఆదరణ కేంద్రంలో అనాధల ఆకలి తీరుస్తున్నారని సతీష్ నాయుడు సేవాగునానికి హ్యాట్సాప్ అన్నారు. ఆదరణ కేంద్రానికి ప్రతి నెలకి ఏదో ఒక సాయం చేస్తూనే ఉన్నారని అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక రాలు భవాని తదితరులు పోల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుపి మురళీకృష్ణ**



**కర్నూలు అక్టోబర్ 11సూర్య న్యూస్** జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మరియు కాంగ్రెస్ అభిమానులకు మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు పాలకమండలి మాజీ సభ్యులు, కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పి మురళీకృష్ణ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. హిందువులకు దసరా పండుగ ముఖ్యమైన పండుగ అని భక్తులు దుర్గామాతకు తొమ్మిది రోజులు (నవరాత్రులు) పూజలతో ఎంతో భక్తి శ్రద్ధలతో నియమనిష్టలతో పూజలు చేసి పదో రోజు విజయదశమి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకొని దుర్గామాత కృపకు పాత్రులు కాగలరని పి మురళీకృష్ణ గారు ఆకాంక్షించారు.

### దసరా శుభాకాంక్షలు తెలిపిన...
## రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి అక్టోబర్ 11సూర్య న్యూస్** రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దసరా పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు



తెలిపారు. ఐదేళ్ల దుష్టపాలనను ఏపీ ప్రజలు తరిమి తరిమి కొట్టారని, కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ పట్టం కట్టారని అన్నారు. సైకో పాలకులను ప్రజా మద్దతుతో తరిమికొట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధి లోనే రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలతో పెట్టుబడుల వరద వస్తున్నదని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వరద ముంపుతో విజయవాడ ప్రాంతం తీవ్ర విపత్తును ఎదుర్కొన్నప్పటికీ, ప్రజలందరూ ప్రభుత్వానికి చేయూతను అందించడంతో విపత్తును ఎదుర్కోవడంలో ప్రభుత్వం సఫలీకృతం అయిందని అన్నారు. చెడుపై మంచి మరియు దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి అని ఆయన పేర్కొన్నారు .దసరా పండుగ ప్రజలందరికీ మేలు చేయాలని, సమగ్ర అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దసరా పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే నా లక్ష్యం...

**ఉద్యాన పంటలకు ఆలస్యం లేకుండా బిల్లులు వచ్చేలా చూస్తా...**

**సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని**

**కళ్యాణదుర్గం అక్టోబర్ 11 సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే నా లక్ష్యం అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబులి అన్నారు. పట్టణంలోని ప్రజా వేదిక వద్ద నియోజకవర్గంలోని అన్ని మండలాల మండల పార్టీ అధ్యక్షులు, నాయ కులు, క్లస్టర్ ఇంచార్జులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లతో ఉద్యాన పంటలు, ఉపాధి పనులపై ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సమీక్ష సమావేశం నిర్వహించారులి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబులి మాట్లాడుతూ... గతంలో లాగ బిల్లులు ఆలస్యం కాకుండా రైతులకు అందేలా చూస్తామన్నారు. .. మన నియోజకవర్గం లో 3500 ఎకరాలు నియోజకవర్గానికి ఒక్కటే అనుమతులు ఇచ్చారని, అవసరమైతే మరిన్ని ఎకరాలకు కూడా అనుమతులు ఇచ్చే విధంగా చూస్తామని తెలిపారు.. రాబోవు రోజుల్లో మన ప్రాంతానికి కృష్ణా జలాలు వస్తాయి కాబట్టి రైతులు పండ్ల మొక్కలు నాట్టుకుంటే అవి మన భవిష్యత్తుకు బాగుంటాయని, మన కుటుంబానికి, మన పిల్లలకు ఉపయోగం ఉంటుంది.. అంతే కాకుండా ప్రతి గ్రామంలోనూ ఉన్న సమస్యలు తెలుసుకుని వాటిని వినతిపత్రం రూపంలో లిఈ నెల 15న పల్లె పండుగ కార్యక్రమానికి విచేస్తున్న కలెక్టర్‌లి దృష్టికి తీసుకెళ్లి మన ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనేజిలు, తారు రోడ్లు, విద్యుత్, వీధి లైట్లు, తాగునీరు, ఇల్లు, స్థలాలు, పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా సమస్యలు పరిష్కరించుకునేందుకు వీలు ఉంటుందన్నారు.. ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు, బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్, గొర్రెలు, పశువులకు షెడ్లు నిర్మించుకుని ఉపాధి పొందాలని అందరూ సక్రమంగా వాటిని ఉపయోగించుకోవాలన్నారు.. మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయగలిగితే మరిన్ని నిధులు మన నియోజకవర్గానికి కలెక్టర్ గారు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారని, గత ప్రభుత్వంలో చాలా మంది కాంట్రాక్ట్ వర్కులు చేసి బిల్లులు రాక నానా ఇబ్బందులు పెట్టారు, ఇప్పుడు ఆలా కాకుండా మీరు చేసే పనిని బట్టి వారంలోగా బిల్లులు అందేలా చూస్తా.. గ్రామంలో అందర్నీ కలుపుకుని సమన్వయంతో పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలి.

# జగన్మాత ఆశీస్సులతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి

**ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం...విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**చిలకలూరిపేట అక్టోబర్ 11సూర్య న్యూస్** జగన్మాత ఆశీస్సులతో కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముందుగా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. మనలోని దుర్గుణాలే రాక్షసులు, మనలోని దైవాంశే ఆ మహాశక్తి. ఆ శక్తిని గుర్తించి, ఆరాధించి తద్వారా మనలోని దుర్గుణాలను తొలగించమని వేడుకోవడమే దుర్గా నవరాత్రుల పూజలోని అంతరార్థమని వివరించారు. అందరి మంచి కోరుతూ.. రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ కూటమి ప్రభుత్వం .. ప్రజలతో “ఇది మంచి ప్రభుత్వం” అనిపించుకుంటుందని వెల్లడించారు. లిప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయంలి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారన్నారు, ఎన్‌డీఏ కూటమి భాగస్వామి అయిన రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా సహాయం అందిస్తుందని బాలాజి వివరించారు. పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక



సదుపాయాలు, సామాజిక సంక్షేమం దిశగా ఏపీ అభివృద్ధి చెందడానికి కేంద్రం సహకరిస్తుందని వెల్లడించారు. ఇందులో భాగంగానే పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర జల శక్తి శాఖ తొలిసారిగా అడ్వాన్స్ నిధులు విడుదల చేసిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2,348 కోట్లు విడుదల చేసిందని వెల్లడించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో అన్ని రంగాల్లో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కేంద్రం సహకారంతో ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. . ఒకవైపు అమరావతి రాజధాని, మరోవైపు పోలవరం నిర్మాణం పనులను వేగంగా పూర్తిచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో అభివృద్ధికి బాటలు వేసేలా కృషి చేస్తున్నారన్నారు. జగన్ పాలనలో ధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్ళీ మంచి రోజులు తీసుకురావటానికి కూటమి ప్రభుత్వంలోని ప్రతి ఒక్కరూ శ్రమిస్తున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం జగన్మాత ఆశీస్సులతో రానున్న రోజుల్లో మరన్ని కార్యక్రమాలు చేపట్టనుందని, ప్రజా రంజక పాలన కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు.

## భవాని భక్తులకు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ

**పీవీ లే అవుట్ వద్ద భిక్ష కార్యక్రమం: కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి /గోకవరం అక్టోబర్ 11సూర్య న్యూస్:** శ్రీ కనకదుర్గమ్మ మాలధారణ చేసిన భవానీలకు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస





రావు ఆధ్వర్యంలో స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కేఎస్ పీవీ లే అవుట్ వద్ద శుక్రవారం భిక్ష కార్యక్రమం నిర్వహిచారు. గ్రామంలోని కనకదుర్గమ్మ మాల ధారణ చేసిన భవానీ భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు స్వయంగా భవానీలకు అన్న ప్రసాదాలు వడ్డించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవానీ మాల దీక్షను భక్తులు ఎంతో నియమ నిష్ఠ, భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారని, అలా దీక్ష చేపట్టడం ఎన్నో జన్మల పుణ్యమని అన్నారు. స్థానిక దేవి చౌక్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద దేవీ నవరాత్రి మహోత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయని, ప్రతి రోజు జరిగే ఈ వేడుకలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ...
## సమన్వయకర్తల కమిటీ భేటీ

**నెల్లూరు అక్టోబర్ 11 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు మరియు కందుకూరు





నియోజవర్గానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమన్వయకర్తల సమావేశం మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో పార్టీ ప్రతిష్ఠానికి చేపట్టవలసిన చర్యల గురించి విస్తృతంగా చర్చించారు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవల్సిన చర్యల గురించి సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గాల ఇంఛార్జీలు పలు సలహాలు సూచనలు తెలియజేశారు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీల ఏర్పాటు, అనుబంధ సంఘాల కమిటీలతో పాటు, అధికార ప్రతినిధుల నియామకాలను కూడా నియోజకవర్గాల ఇంఛార్జీల సూచనలతో, జిల్లా సీనియర్ నాయకుల సలహాతో త్వరలోనే పూర్తి చేస్తామని జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకొని వెళ్లడానికి రోడ్ మ్యాప్ సిద్ధం చేయనున్నట్లు సమావేశంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరినీ ఒక్కతాటిపై తీసుకొని వచ్చి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని జిల్లాలో తిరుగులేని శక్తిగా తయారు చేయడమే తమ లక్ష్యమని సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గాల సమన్వయకర్తలందరూ ముక్తకంఠంతో ప్రకటించారు. సమావేశానికి హాజరైన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మేరిగ మురళీధర్ , రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ,కిలివేటి సంజీవయ్య ,మేకపాటి విక్రమ్ రెడ్డి, బుర్ర మధుసూదన్ యాదవ్, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ,ఆనం విజయ కుమార్ రెడ్డి , మేకపాటి రాజగోపాల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## SI ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

**ప్రకాశం అక్టోబర్ 11సూర్య న్యూస్ :** పొన్నలూరు మండలం పోలీస్ స్టేషన్ నందు SI గా నూతన బాధ్యతలు చేపట్టిన కె.అనుక్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కొండేపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి



మనోజ్ కుమార్ మరియు పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు తురక మాల్యాద్రి, అన్నవరపు క్రాంతి కుమార్, పత్తిపాటి మాధవరావు, మద్దాలి మహేంద్ర, దాసరి రాము, గుర్రం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వవాహనము పై బృందావన శ్రీనివాసుడు

**కావలి అక్టోబర్ 11సూర్య న్యూస్ :** బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారంరోజు రాత్రి “అశ్వవాహనం”పై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. వాహనసేవ ముందు భక్తజన బృందాలు కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ కోలాహలంగా వాహన సేవ జరిగనుందిలి. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకోనున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా



వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియ నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనం అధిష్టించి భక్తులకు కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తున్నారు. తన నామ సంకీర్తనతో కలిదోషాలకు దూరంగా ఉండమని ప్రబోధిస్తున్నాయిఅని ....బృందావనం కాలనీ అధ్యక్షులు శ్రీరాం మాల్యాద్రి భక్తులకు వివరించారు.

## క్యాలెండర్ల ఆవిష్కరణ

**శ్రీశైలం(దేవస్థానం),అక్టోబర్ 11 సూర్య న్యూస్** దేవస్థానం ప్రచురించిన 2025వ సంవత్సరపు రెండు రకాల 12 షీట్ల క్యాలెండర్లు, సింగిల్ షీట్ పంచాంగం క్యాలెండరు




మరియు టేబుల్ క్యాలెండరును శుక్రవారం రోజున అమ్మవారి ఆలయంలోని ఆశీర్వచన మండపములో ఆవిష్కరించబడ్డాయి. రాష్ట్ర దేవదాయశాఖమంత్రివర్యులు ఆనం రామనాయుడు, స్థానిక శాసనసభ్యులు బుడ్డారాజశేఖరరెడ్డి, దేవదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ ఈ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్లలోని పంచాంగ వివరాలను దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి శ్రీ పండిత బుట్టే వీరభద్ర దైవజ్ఞ వారు రూపొందించారు. ఈ క్యాలెండర్లోని ఛాయచిత్రాలను ప్రఖ్యాత ఫోటోగ్రఫీ నిపుణులైన బి. శ్రీధరరాజు, ప్రాక్సిస్ స్టూడియో వారు చిత్రీకరించి రూపొందించారు.

# రాష్ట్ర ప్రభుత్వంచే పట్టు వస్త్రాల సమర్పణ

**శ్రీశైలం(దేవస్థానం) అక్టోబర్ 11 సూర్య న్యూస్ :** దసరా మహోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తరుపున దేవదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి సమర్పించారు. ఈ వస్త్రసమర్పణ కార్యక్రమములో స్థానిక శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి, దేవదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ శ్రీస్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సమర్పణలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత మేళతాళాలతో మంత్రిమంత్రివర్యులు, శాసన సభ్యులు, మరియు కమీషనర్ ఆలయప్రవేశం చేసి వేదపండితులు, అర్చకస్వాముల మంత్రోచ్చారణలతో





వస్త్రసమర్పణను చేశారు. ఎంతో చారిత్రక ప్రసిద్ధి పొందిన శ్రీశైల క్షేత్రంలో ఎందరో చక్రవర్తులు, రాజులు, రాజకుటుంబీకులు మొదలైన వారు ఆయా ఉత్సవ సందర్భాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించేవారని ప్రతీతి. ఈ సంప్రదాయాన్ని అనుసరించే రాష్ట్ర ప్రభుత్వం ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలోను మరియు దసరా మహోత్సవాలలోను పట్టువస్త్రాలను ఆనవాయితీగా సమర్పిస్తోంది.

అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి,

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**పుట్టపర్తి: అక్టోబర్ 11సూర్య న్యూస్** నియోజకవర్గ వ్యాప్తంగా అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి












పరామర్శించారు. అమ్మడుగూరు మండలం కంచరవాండ్ల పల్లి లక్ష్మీరెడ్డి, పూలకుంట్లపల్లి ఎక్స్ ఎంపీటీసీ జగదీశ్ రెడ్డి, లోకోజుపల్లి వెంకటరెడ్డి, మహ మ్మాదాబాద్ గ్రామానికి చెందిన పొగాకు భాషా, అదే గ్రామమంలో ఎస్. సి. కాల నీలో మరణించిన ఫోటో నరసింహులు భార్య రామకృష్ణమ్మలు, నల్లమాడ గ్రామానికి చెందిన మోదీనమ్మ భర్త హైదర్ వలీ, చౌటకుంట పల్లి గ్రామానికి చాకలి పెద్దన్న కుమారుడు సురేష్ గుండెపోటుతో మరణించిన కారణంగా వారి కుటుంబాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. అలాగే అమడుగురు మండలం కుమ్మరిల్లు గ్రామానికి చెందిన వెంకటరమణ బైకు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అతని గృహానికి వెళ్లి పరామర్శించి ఓదార్చి ధైర్యం తెలిపారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**ఓడీసీ /నల్లమాడ : అక్టోబర్ 11సూర్య న్యూస్** ఓబులదేవర మండలం తంగేడు కుంట గ్రామానికి చెందిన సర్పంచ్ హ మీదాబాను రఫీల అలాగే నల్లమాడ మ ండలం అరవాండ్లపల్లి తండాకు చెందిన వైయస్సార్సీపి మండల కన్వీనర్ డుంగవత్ కుల్లా యి నాయక్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో, నేరాలవంక తాండ రాజేంద్ర నాయక్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొని వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే వెంట వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుమ్మల వెంకటేశ్వర స్వామి ఒక్క పొద్దులకు తరలి రండి

ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతా శరత్ కుమార్ రెడ్డి

**అమడగూరు : అక్టోబర్ 11సూర్య న్యూస్**

తుమ్మల వెంకటేశ్వర స్వామి తిరుమల అమావాస్య ఒక్కపొద్దులు 2 వ శనివారం సంధర్భంగా స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చింతా శరత్ కుమార్ రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తుమ్మలకొండా వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు గోపీసెట్టి శ్రీనివాసులు మరియు వారి కుటుంబ సహకారం తో మంచినీరు మరియు భోజన సదుపాయం ఏర్పాటు చేశామని తెలిపారు.తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకోలేని భక్తులు తుమ్మలయ్య కొండనే తిరుమల కొండగా భావించి ఇక్కడే తమ యొక్క మొక్కులు తీర్చుకొనే ఆనవాయితి గత అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నదని తెలిపారు. తుమ్మల కొండ వెంకటేశ్వర స్వామినీ దర్శించుకుంటే తమ మొక్కలు నెరవేరుతాయని ఇక్కడ భక్తుల నమ్మకం చాలామంది భక్తులు తమకు పెళ్లిళ్లు కావాలని, సంతానం కావాలని కోరుకుంటూ వస్తుంటారు.మన రాష్ట్రంతో పాటు కర్ణాటక రాష్ట్రంలో చిక్బల్లాపూర్ బాగేపల్లి,పావగడ తదితర ప్రాంతాల నుంచి స్వామివారి దర్శించు కోవడానికి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని ఆలయ కమిటీ సభ్యులు కొట్టు అశ్వర్థ కుమార్,కొట్టు రామాంజినేయులు, శ్రీనివాసులు, రామచంద్ర,ఈశ్వర్య,సరళమ్మ,ఉమాపతి రెడ్డి, పూజారి రమణ తదితరులు తెలిపారు.

# పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఆయుధ పూజ

జిల్లా ప్రజలందరికీ, పోలీసు అధికారులు , సిబ్బందికి విజయ దశమి శుభాకాంక్షలు తెల్పిన ..జిల్లా ఎస్పీ

**కర్నూలు అక్టోబర్ 11సూర్య న్యూస్** దుర్గా దేవికి ,పోలీసులు వినియోగించే అన్ని రకాల తుపాకులకు, వాహనాలకు ప్రత్యేక



పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ దంపతులు జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు , సిబ్బందికి కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపియస్ శుక్రవారం విజయ దశమి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్బంగా ప్రతీ ఏటా ఆనవాయితీ గా చేపట్టే ఆయుధ పూజ ను జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ దంపతులు నిర్వహించారు. పోలీసు ఆయుధగారంలో పోలీసులు వినియోగించే ప్రతీ ఆయుధాన్ని అలంకరించారు.దుర్గాదేవి చిత్రపటానికి, జమ్మిచెట్టుకు, పోలీసు వాహనాలకు పూజలు చేశారు. విజయాలకు చిహ్నామైన ఈ విజయదశమి అన్ని రంగాల్లో




అందరికి విజయం చేకూర్చాలని ,సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని ఈ



సందర్భంగా జిల్లా ఎస్పీ జి .బిందు మాధవ్ ఐపీఎస్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్, కర్నూల్ డిఎస్పి జె. బాబు ప్రసాద్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు,స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, ఆర్ ఐలు నారాయణ, సోమశేఖర్ నాయక్, జావేద్ , పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, ఆర్ ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గష్టమి వేడుకలు



**హిదూపురం అక్టోబర్ 11సూర్య న్యూస్** శరన్నవరాత్రి దుర్గాష్టమి సందర్భంగా లేపాక్షి దేవాలయంలో టిడిపి మండల కన్వీనర్ ఈ జయప్ప ఎంపిటిసి లలితమ్మ దంపతులు శు క్రవారం ఉదయం వీరభద్ర స్వామికి, దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రమానందన్, ఈవో నరసింహామూర్తి, టిడిపి నాయకులు కార్యకర్తలు ,గ్రామపెద్దలు, భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## దసరా, దీపావళికి వెళ్లే... ట్రైన్ ప్రయాణికులకు తీపి కబురు

1400 రైలు ట్రిప్పులు, ఇక ఆ చింత అక్కర్లేదు

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 11సూర్య న్యూస్** దసరా, దీపావళి దేశంలోనే పెద్ద పండగలు. ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఈ పండగలకు



సొంతూళ్లకు చేరుకుంటారు. అందుకు బస్సులు, ట్రైన్లు ఆశ్రయిస్తుంటారు. ప్రతిసారి పండగల సమయంలో ట్రైన్లు రద్దీగా ఉంటాయి. దీంతో ప్రయాణాలు నరకప్రాయం అవుతుంటాయి. అయితే ఈసారి ఆ చింత అక్కర్లేదు. పండగలకు సొంతూళ్లకు వెళ్లే ట్రైన్ ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే తీపి కబురు చెప్పింది.దసరా, దీపావళి పండగల రద్దీని దృష్టిలో పెట్టుకుని జోన్ పరిధిలో స్పెషల్ ట్రిప్పులు తిప్పనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. మొత్తం 1,400 ప్రత్యేక రైలు ట్రిప్పులను నడిపిస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ స్పెషల్ ట్రైన్లు.. ఏపీ, తెలంగాణతో పాటుగా ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలకూ అందుబాటులో ఉంటాయని చెప్పారు. అక్టోబరు 30వ తేదీ వరకు ఈ స్పెషల్ ట్రైన్ రాకపోకలు కొనసాగుతాయన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, తిరుపతి సహా జోన్ పరిధిలోని మొత్తం 150 రైల్వేస్టేషన్లలో 'నవరాత్రి స్పెషల్ థాలీ' పేరుతో ప్రయాణికులకు ప్రత్యేక భోజన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు.దసరా పండుగులకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎండీ సజ్జనార్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈ సారి మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంతో రద్దీ దృష్ట్యా గత ఏడాదితో పోల్చితే అదనంగా మరో 600 స్పెషల్ సర్వీసులను నడుపుతోంది. హైదరాబాద్ నగరంలోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్‌పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బొరబండ, శంషాబాద్ తదితర ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. ప్రయాణికుల రద్దీని బట్టి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. ప్రయాణికులకు సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా వలంటీర్లనూ నియమించామన్నారు. కాగా, ఈ ప్రత్యేక బస్సు సర్వీసుల్లో టికెట్ ధరలు పెంచారు. దాదాపు 50 శాతం అదనంగా టికెట్ ధరలు వసూలు చేస్తున్నారు. ఈ నిర్ణయం పట్ల ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పావురాల సాయంతో చోరీలు, 50 ఇళ్లు లూటీ

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 11సూర్య న్యూస్** కర్ణాటక రాజధాని బెంగళూరులో సరికొత్త రకమైన దొంగతనాలు బయటపడ్డాయి. దాదాపు 50 ఇళ్లను ఒక్కడే వ్యక్తి దోచుకున్నాడు.



పావురాలతో ఇలా ఆ దొంగ.. చోరీలకు పాల్పడుతున్నాడని తెలిసి పోలీసులో అవాక్కయ్యారు. ఈ నేపథ్యంలోనే ఎట్టకేలకు ఆ దొంగను పట్టుకున్న పోలీసులు.. అతడి నుంచి రూ.30 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విచారణలో పావురాల ద్వారా ఆ దొంగ చేసిన దొంగతనాలు విని పోలీసులు షాక్ అయ్యారు. ఇక తరచూ దొంగతనాలు చేసే ఆ దొంగ.. గతంలో ఎన్నోసార్లు జైలుకు వెళ్లి.. బెయిల్‌పై బయటికి వచ్చాడు. అయినా దొంగతనాలు మానకుండా చేస్తూనే ఉంటూ తాజాగా దొరికిపోయాడు.మంజునాథ్ అనే 38 ఏళ్ల దొంగను తాజాగా బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. చోరీలు చేయడంలో ఆరితేరిన మంజునాథ్.. పావురాలను తన దొంగతనాల కోసం ఉపయోగించేవాడు. పావురాలను పెంచుకునే మంజునాథ్ వాటితోనే చోరీలు చేసేవాడు. పావురాలకు ట్రైనింగ్ ఇచ్చి.. వాటి శరీరానికి చిన్న చిన్న కెమెరాలు, ట్రాన్స్‌మీటర్లు అమర్చి వాటితో ప్రాక్టీస్ చేయించాడు. ఇక ఆ పావురాలను ట్రైనింగ్ ఇచ్చిన తర్వాత వాటిని కాలనీల్లోకి వదిలేసేవాడు. అవి వెళ్లే రూట్‌ను కెమెరాల ద్వారా సెల్‌ఫోన్‌లో చూసేవాడు. పావురాల ద్వారా సీసీ కెమెరాలు ఎక్కడ ఉన్నాయి.. ఎక్కడ సెక్యూరిటీ సిబ్బంది లేరు.. తాళాలు వేసిన ఇళ్లను గుర్తించేవాడు.హొసూర్‌కు చెందిన మంజునాథ్ బెంగళూరులోని నాగరత్‌పేటలో నివాసం ఉంటూ దొంగతనాలకు పాల్పడేవాడు. ఆ కాలనీ, ఇళ్లపై రెక్కీ నిర్వహించిన తర్వాత మంజునాథ్.. ఆ ఇళ్లపై పడి దోచుకునేవాడు. అయితే ఎవరికైనా దొరికిపోతే.. తాను పెంచుకుంటున్న పావురాలు.. తప్పిపోయి ఆ ఇంటికి వచ్చాయని వాటిని పట్టుకోవడానికి వచ్చానంటూ అబద్ధాలు చెప్పేవాడు. ఇలా దాదాపు 50 ఇళ్లల్లో చోరీలు చేసినట్లు పోలీసుల విచారణలో ఒప్పుకున్నాడు. తాళం వేసిన ఇళ్లను పావురాలు గుర్తించిన తర్వాత ఇనుపరాడ్‌తో ఇంటి తాళాన్ని పగలగొట్టి అందులోకి దూరేవాడు. అనంతరం ఇంట్లో డబ్బు, బంగారం ఎక్కడ ఉందో కనిపెట్టి దొంగిలించేవాడు.అయితే వరుసగా చోరీలు జరుగుతుండటంతో ఫిర్యాదులు వెల్లువెత్తడంతో బెంగళూరు సిటీ మార్కెట్ పోలీసులు రంగంలోకి దిగారు. గజదొంగ అయిన మంజునాథ్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తే అసలు విషయం బయటికి వచ్చింది. అనంతరం అతడ్ని అరెస్ట్ చేసి.. రూ.30 లక్షల విలువైన 475 గ్రాముల బంగారం, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నారు.

## శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా శ్రీ కొండలమ్మ అమ్మవారు

**పెడన అక్టోబర్ 11సూర్య న్యూస్ :** లోక కళ్యాణం కోసం మహిషాసురుని వధించి మహిషాసుర మర్ధిని గా అమ్మవారి ని అలంకరించటంతో భక్తులు అమ్మవారిని కొలిచేందుకు బార్లు తీరారు.మహర్నవమి సందర్భంగా మహిళలు ,వేలాదిగా తరలివచ్చి శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. పాల పగుళ్ళతో, కుంకుమార్చనతో ,అమ్మవారిని కొనియాడారు. భజనలు ,కోలాటాలతో, ఆలయ ప్రాంగణం అంతా మారు మోగింది. వివిధ సాంస్కృత కార్యక్రమాలతో, భక్తులకు కనువిందు కలగజేసాయి. మహిషాసుర మర్దనిగా అమ్మవారి భక్తులకు దర్శనం ఇవ్వటంతో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భక్తులు బార్లు తిరారు.ఈ క్రమంలో ఆలయ ఈవో ఏ కొండలరావు ,ఉత్సవ కమిటీ సభ్యులు ,భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ,తగిన ఏర్పాట్లు చేశారు.వచ్చిన భక్తులకు ప్రసాదాలు అందించారు.శ్రీదేవి శరన్నవరాత్రులు రేపటి విజయదశమి తో ముగియనుంది రేపటి దినమున అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అవతరించినన్నారు.

## ప్రతి రోజూ గరుడ సేవగా భావించి అత్యంత... భక్తి శ్రద్ధలతో భక్తులకు సేవలు అందించాలి

అధికారులకు దిశా నిర్దేశం చేసిన టీటీడీ ఈవో

**తిరుమల అక్టోబరు 11సూర్య న్యూస్** ప్రతి రోజూ గరుడ సేవగా భావించి అత్యంత భక్తి శ్రద్ధలతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని టీటీడీ ఈవో జె శ్యామలరావు అన్నారు. తిరుమలలోని బ్రహ్మోత్సవం సెల్‌లో శుక్రవారం ఉదయం అక్టోబరు 12న జరగనున్న చక్రస్నానం ఏర్పాట్లపై ఈవో, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఏర్పాట్లపై చర్చిస్తూ, చివరి రోజు కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఉద్యోగులను కోరారు.పుష్కరిణిలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, పురుషులు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత మెరుగ్గా ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు.శనివారం చక్రస్నానం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుణ్యస్నానాలు ఆచరించాలని, ఆరోగ్య (పారిశుద్ధ్యం), వైద్య, విజిలెన్స్ విభాగాలు మరింత చురుగ్గా పనిచేయాలని ఆయన సంబంధిత అధికారులను



కోరారు. పుష్కరిణి సామర్థ్యం చాలా తక్కువగా ఉన్నందున క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో పోలీసులతో సమన్వయం చేసుకొని పని చేయాలని సివిఎస్‌ఓను ఈవో ఆదేశించారు.అనంతరం అదనపు ఈవో మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విభాగం ఇప్పటికే పుష్కరిణి, పరిసర ప్రాంతాలలో సమాచార బోర్డులు ఏర్పాటు చేసిందని, పుష్కరిణి లోపల స్థలం పరిమితంగా ఉండడంతో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది మరింత జాగ్రత్తగా విధులను నిర్వహించాలని సూచించారు. పుష్కరిణిలో ప్రతి 20 మీటర్ల దూరానికి ఒక ఈతగాడిని, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందితో పాటు 40 లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేసినట్లు సివిఎస్‌వో శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.